Regd. No. H 18

విడిప్రతి 30 పైసలు

శుక్రవారం 23-11-73

కౌసా +

తెంచామందుసేవించండి, ఆయాసము వెంటనే నివారణమగును. శ్వాసక్రియ తెగిపోయి హాయిగా నుండును. 'ఇసినోఫిలియా' కు చాలామంచిది. వ్యాధిని శాశ్వతముగా నివారించి శరీరమునకు బలమునిచ్చును. ఆయుర్వేదౌషధము వెల: 200 మి లి రు. 4-25

వి. యస్. ఫార్మా

రామాశీనీధి - నెల్లూరు

జమీన్ రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడుగారు

సంపుటి 45 సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి సంచిక 45

For the Best coaching in Typewriting, Shorthand & Accountancy

Contact:

PRINCIPAL

RAVI INSTITUTE OF COMMERCE

(Regd. by the Govt. of A. P.)

Muttarajugopalrao Street,

Trunk Road - NELLORE

రామచంద్రారెడ్డికి చెన్నారెడ్డి
వెంగళరావుకు బ్రహ్మానందరెడ్డి
చొక్కారావుకు నరసింహారావు

★

ఈ వ్యతిరేకతలమధ్య నలిగిపోతున్నది నాయకత్వ సమస్య!

పార్టీ నాయకత్వ సమస్య రానురాను ఎండమావుల వెంబడి పరుగెత్తడంగా మారింది. ఎంతగా పోయినా చేరువనే వున్నట్లు కనపడుతుందిగాని చేతికందడం లేదు. "పాట ఆగిందా సీటు గోవిందా" అన్న మ్యూజికల్ కుర్చీల ఆట ఇంతకంటె నయం. ఇక్కడ ఉన్న ఒక్క కుర్చీలో కూర్చోడానికి చాలామంది పరుగులెత్తుతున్నారుగాని, మరి పాట ఎప్పుడు ఆగుతుందో తెలియడంలేదు; ఎవరెవరు గోవిందా కొడ్తారో తెలియడంలేదు.

ఈ వారంలో బ్రహ్మానందరెడ్డిగారి రాకతో యీ సమస్య పరిష్కారం ఒక కొలిక్కి వస్తుందనుకున్న అంచనాలు తారుమారు అయ్యాయి. అయినా ఏకాభిప్రాయం కుదరకపోతే నవంబరు 24, 25 తేదీలలో కాంగ్రెసుపార్టీ సమావేశం జరగవచ్చునని మళ్ళీ ఊహించారు. అదయినా జరుగుతుందన్న నమ్మకం లేక, అలా జరగకపోతే డిసెంబరు వరకు జరగదన్నారు. అందుకే నాయకత్వం వార్తలలో వున్నా వచ్చిన్న తెలుగు సినిమాలోకూడా ఉండదంలేదని అన్నారు.

ఇంతకూ బ్రహ్మానందరెడ్డి నాయకుడని ఒక్క ప్రధాని ఇందిరకే తెలియాలి. కాని నాలుగు రోజులమాత్రం రాజకీయ సంచలనం, సంప్రదింపులు యమజోరుగా సాగాయి. రాగానే ఆ మహానాయకుడు చెప్పాడు తానే నాయకుణ్ణి బలపరచడం లేదు అని; తనకో అభ్యర్థి లేడని; నాయకుడు మాత్రం అందరికీ ఆమోద యోగ్యుడు కావాలనే తన అభీష్టమని. ఆయన అన్ని చెప్పినా ఎవరికీ ఆ మాటలమీద నమ్మకం కలగలేదు.

ఆయన వెనకాలే ఢిల్లీనుండి వెంగళరావు, పి. వి., చొక్కారావు ప్రభృతులుకూడా రాజధానికి తిరిగివచ్చారు. కేంద్రనాయకులు పి. వి. ని ఢిల్లీలోనే ఉండమని సలహా ఇచ్చినా తిరిగి వచ్చారు. రోజూ తన అనుచరులను పదవరంగంలో పావులవలె నడుపుతూ వచ్చారు నాలుగురోజులూ.

మరి బ్రహ్మానందరెడ్డి, పి. వి. నర్సింహారావును సన్నిహితం చేయాలని ప్రయత్నాలు జరిగాయి. మాజీమంత్రులు అమరనాథ్ రెడ్డి, వెంకటరెడ్డి రాయబారాలు నడిపారు. పి. వి. ని కాదంటే ఆయన సూచించిన వ్యక్తిని (అంటే రాజారామ్) బ్రహ్మానందరెడ్డి వర్గం బలపర్చగలదా అని ప్రతిపాదన. ఫలితం ఏమైందీ తెలీదు.

ఏది ఏమయినా పి. వి. వుండడనేది ఖాయం. అసలు యీ నాయకత్వ సమస్య తేలేలోగా బ్రహ్మానందరెడ్డి కంటే ముందుగానే పి. వి. ని కేంద్రంలో మంత్రిగా తీసుకోవాలని కేంద్రనాయకుల సంకల్పం అని రాజధాని వర్గాలకు అందిన భోగట్టా. ముందా, వెనుకా అనేది ఉంటుంది, నిశ్చయంగా రాష్ట్రరాజకీయాలనుండి ఆయనను తప్పించడమనేది జరుగుతుంది.

పోతే, కిరా ఈ వారాంతానికి పార్టీ మీటింగు జరిగితే శాసనసభ్యులు ఆలోచించవల్సిన అభ్యర్థులు వీరు: శ్రీ నూకల రామచంద్రారెడ్డి, శ్రీ జలగం వెంగళరావు, శ్రీ తె. చొక్కారావు, శ్రీ బి. రాజారాం. మధ్యలో అనుకొని ఆగిపోయిన గుర్రాలలో శ్రీ రాజమల్లు, శ్రీ ఎమ్. ఆర్. కృష్ణ, శ్రీమతి లక్ష్మీకాంతమ్మ వున్నారు. ఎవరూ అంగీకారం కాకపోతే— ఎలాగూ పోటీలు వస్తున్నారుకదా - తనే కాగలనని మనస్సులోనే ఉవ్విళ్ళూరుతున్నాడు శ్రీ పి.వి. రాజా.

రామచంద్రారెడ్డి డాక్టరు చెన్నారెడ్డికి ఆమోదంకాదట; వెంగళరావు బ్రహ్మానందరెడ్డికి ఆమోదం లేదట; చొక్కారావు పి.వి.కి కాదట. ఈ విధంగా అనుకూలత వ్యతిరేకతల మధ్య జనం పార్టీ నాయకులను చేస్తున్నారు, దించేస్తున్నారు. ప్రధానమంత్రి అభిప్రాయంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రికి తన అభ్యర్థి అంటూ ఎవరూ లేరన్నవార్త యీ ఆటకు మరింత ఊతం ఇచ్చింది. అందుకే రోజూ పత్రికల్లో పరస్పర విరుద్ధమయిన వార్తలు వస్తున్నాయి.

ఎవరికివారే తమ అభ్యర్థిత్వాన్ని బలపర్చండని, తనకే అవకాశాలున్నాయన్న ప్రగల్భాలతో శాసనసభ్యులు కలతపడుతున్నారు. దూరంగా ఉంటే మంచిదని ఇళ్ళకు వెళ్ళిపోయినవారుకూడా ఉన్నారు.

వెంగళరావు వర్గంమాత్రం చాలా ఆశావహంగా ఉన్నారు. పార్టీలో బలమనుకున్నా, మరోక విధమనుకున్నా వెంగళరావు అభ్యర్థిత్వాన్ని కేంద్ర నాయకులు అంగీకరిస్తారని. డాక్టరు చెన్నారెడ్డిని చూడారు; బ్రహ్మానందరెడ్డిని చూడినవారు చాలామంది ఉన్నా రాజధానిలో ఉండి చూడనివాళ్ళు వెంగళరావు, పి.వి మాత్రమే. బ్రహ్మానందరెడ్డిబలముయిన వేర్వేరు వాదులలో ఆయన బలపర్చేవాళ్ళున్నారు.

పి.వి స్వాహం నాయకత్వం సమస్య పరిష్కారానికి తొందర పడకూడదని, రోజులు జరిగినకొద్దీ మనస్సులు కూడా తిరుగుతాయని, అందుకోసం జనవరివరకూ పోయినా బాధలేదని. అందుకే ఆయన అనుచరులు ఆంధ్ర కాంగ్రెసు రాష్ట్ర కార్యాచరణ సమితి రద్దు అయ్యేవరకు వారికి పార్టీ మీటింగులలో పాల్గొనే హక్కు లేదని వాదిస్తారు. ఆసమితి ఏనాడో వచ్చిరాయిందన్నా వాళ్ళు ఒప్పుకోరు— దానికి సంస్కారాలు కూడా చేసేవరకు అంగీకరించం అంటారు. ఇది ఆత్మ రాయబారం కోసం లేవనెత్తే అభ్యంతరం.

మరి రామచంద్రారెడ్డి గారి వైర్యమేమిటో తెలియగానే ఆయన కొంటుకుండలేదు; తనకే వస్తుందన్న ధైర్యం బాగా కనపడుతుంది, రాజారామ్ కూడా ఆ ధైర్యంలోనే వున్నారు. ఢిల్లీనుండి రాగానే చొక్కారావుకూడా నాయకుని ఎన్నిక విషయంలో అందరూ ఒక్కటిగానే వ్యవహరిస్తారన్నమాటలు. కేంద్ర నాయకులు ఆయనకు వాగ్దానం ఏమైనా చేశారా అనే అర్థాన్ని స్ఫురింపచేశాయి.

బ్రహ్మానందరెడ్డివర్గీయులు లీలావేరు. తాత్కాలికంగా నయినా— వాస్తవం, అందుకనే మీరు కాకపోయినా మామధ్యనున్న మమ్మల్ని వ్యవహరించనీయండి అని ఆయన సన్నిహితులు కొందరు కోరారనేది నిర్వివాదం. వాళ్ళను ఒక్క త్రాటిమీదకు తీసుకొని రావడానికి బ్రహ్మానందరెడ్డి ఎంతవరకు సఫలత పొందారనేది మంత్రివర్గ నిర్మాణం వరకు తెలీదు.

రాష్ట్రపతిపాలన అంతం రాబోతున్న వనిపించిన కాంగ్రెసు వాయిద్యాలు రోజుకొక పక్కా ఇన్నాళ్ళ రాజధానిలో నిరంతరంగా రాష్ట్రమేలిన ఆఫీసర్లు తిరిగి తరలి వెళ్ళడానికి సిద్ధం అవుతున్నారు. ఇప్పటికే కొన్ని

మా హైదరాబాదు విలేఖరి

రోజులుగా శాసనసభ్యులు, అనుచరులు అంతా గుంపులుగా రావడం ప్రారంభించారు. ఎందుకంటే ఏనాడు మళ్ళీ ఏవరో కొందరు మంత్రులుగా కాబోతారో అని!

ఈలోగా బ్రహ్మానందరెడ్డి ఢిల్లీ తిరిగి వెళ్ళారు. శ్రీశైలం పర్యటనకు వెళ్ళొచ్చిన తర్వాత పి. వి. కూడా ఆయన వెనకనే ఢిల్లీ వెళ్ళారు. ఇంకెందరికి ఢిల్లీ రమ్మనమని ఆహ్వానాలు వస్తాయో తెలీదు. వెంగళరావు

-కొనసాగింపు పేజీలో



మహేంద్ర హైబ్రీడ్ సీడ్సు కంపెని

హెడ్ ఆఫీసు : జాల్నా (మహారాష్ట్ర)

నెల్లూరు, ప్రకాశం, చిత్తూరు జిల్లా రైతులకు

ఒక మంచి సదవకాశము

మేము రబీసీజనులో డిసెంబరు జనవరి, 1973 (4) జొన్న రకములగు CSH-1, CSH-5, సీడ్ ప్రొడక్షన్ ప్రోగ్రాములలో వేయించదలచుకున్నాము. మీరు పండించినవిత్తనములు అగ్రిమెంట్ ద్వారా కింద కనుబరచిన రేట్లతో తీసుకొందుము

1 CSH-1 Rs. 360/100 Kgs
2. CSH-5 Rs. 425/100 Kgs

పై జొన్నపైరును పండించుటయందు కుతూహలము వున్నవారు ఈ క్రిందివారిని సంప్రదించండి

ఎల్. కేదారేశ్వరరావు,
12 N G R Building
గిరిపురము — తిరుపతి.
శ్రీనివాస సీడ్సు సప్లయర్సు,
17/117 ట్రంకురోడ్డు — నెల్లూరు.

పొలము - బిల్డింగు

యాలం నోటీసు

ఇందువల్ల తెలియజేయడ మేమనగా M/s. యూనివర్సల్ సీ ఫుడ్సు ప్రైవేట్ లిమిటెడ్, తడ, నెల్లూరు జిల్లా ఆంధ్ర ప్రదేశ్ వారికి సంబంధించిన పొలము, పక్కా బిల్డింగు, నెల్లూరుజిల్లా తడ గ్రామంలో సూళ్ళూరుపేట తహశీల్దారు వారిచే తే 29-11-73 ది ఉదయం 11 గంటలకు వేలం వేయబడును.

1) పొలము రు 3-36 సెంట్లు
2) పక్కాబిల్డింగు- 44 అంకణములు
3) టింకు రేకుల షెడ్డు 15 అంకణములు

ఏ. నరసింగరావు.
అసిస్టెంటు డైరెక్టర్ ఆఫ్ ఫిషరీస్.
నెల్లూరు.

జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల
సూళ్ళూరుపేట

టెండరు నోటీసు

సూళ్ళూరుపేట బాలికోన్నత పాఠశాలకు కావలసిన ఫర్నిచరును అనగా ఉక్కు టేబుల్ తస్కులు, కుర్చీలు, నల్ల బల్ల బోర్డులు స్టాండుతో సహా మొదలగునవి సప్లయి చేయుటకు ఒక్కొక్క వస్తువుకు ఎంతరేటు వచ్చున పట్టిలు వేయగలరో తెలియజేస్తూ, తే 6-12-73 ది ఉదయము 10 గంటల లోగా ప్రధానోపాధ్యాయినిగారిచే టెండర్లు కోరబడుచున్నవి. నిర్ణీత ధరావత్తు రూ 27-50 లు, తే 5-12-73 ది లోగా చెల్లించి రసీదును టెండరుతో దాఖలుచేయవలెను. టెండర్లు, సీలు వైన టెండరు ఫారము సమక్షమున తే 6-12-73 దిన మధ్యాహ్నము 3 గంటలకు ప్రధానోపాధ్యాయిని ద్వారా తెరువబడును. ఓ గతా ఫిషరీసుకు ఆఫీసు పనిచేయు వేళలందు తెలుసుకొనవచ్చును.

ఏ. లీలాదేవిబ్.
హెడ్‌మిస్ట్రెస్
జిల్లాపరిషత్ గరల్సు హైస్కూలు,
సూళ్ళూరుపేట.

మాల్యాపురం డి. ము. కోర్టులో
ఓ. ఎస్. నెం 97/1973

బలభద్రి పిచ్చయ్య —వాది.
ముడిమేల సందిరెడ్డి వగైరా —ప్రతివాదులు

ఓ. 1 ముడిమేల సందిరెడ్డి s/o పెద్ద గోపాలరెడ్డి, సాకిన మల్లప్పచింతకుంట. ఆళ్ళగడ్డ తాలూకా.

ఈ నెంబరులో వాది దావా సైయింటు పరిహారం నిమిత్తము సిమీద దావా చేసినందున నీకేమైనా ఆక్షేపణయున్నయెడల తే 10-12-73 ది ఉదయం 11 గంటలకు పై కోర్టువారికి హాజరై తెల్పుకోవలసినది. లేనియెడల నీ పరోక్షమందు తీర్మానించబడును.

—ఇన్నమూరు వెంకటసుబ్బారావు,
వాది తరఫు అడ్వొకేటు.

గుడి —టి ప్రి. డి. ము. కోర్టులో
ఎస్. సి. నెం. 138/1973

నిమ్మగడ్డ సత్యనారాయణరావు, జగరావు రావు ధర్మరాజు కంపెని రెప్రజెంటెడ్ బై మేనేజింగ్ పార్టనర్ నిమ్మగడ్డ సత్యనారాయణ రావు- —వాది.

1) కొల్లి నరసింహారావు, 2) కొల్లి సీతారామయ్య, సా॥ జగ్గయ్యపేట —ప్రతివాదులు

ఈ నెంబరు దావాలో పై ప్రతివాదులకు వ్యతిరేకంగా దావానమునులు పేపరులో ప్రచురణ నిమిత్తం తే 14-12-73 దీకి వాయిదా అయియున్నది. ఏమైనా ఆక్షేపణ వున్నయెడల పై తేది ఉదయం 10-30 గంటలకు హాజరయి తెలుపుకొనవలెను. లేనియెడల ఎక్సుపార్టీగా తీర్పు లు పొందబడును.

—ఎం. ప్రకాశరావు,
వాదితరఫు అడ్వొకేటు.

☆ జమీన్ రైతు ☆

శ్రీ ప్రమాదీచ కార్తీక బహుళ చతుర్దశి శుక్రవారం 23-11-73

కాంగ్రెస్‌ల కలయిక

కాంగ్రెస్ రెండుగా చీలడానికి నాయకుల వ్యక్తిగత విభేదాలు, ద్వేషాసూయలే కారణంకాని, ఆశయాలు, లక్ష్యాలు కారణం కాదనేది పసిపిల్లవాడికికూడా తెలిసిన సత్యం. ఆవేశాలు, ఉద్రేకాల మధ్య చరగని చరిత్రగలిగిన కాంగ్రెస్ సంస్థ రెండుగా చీలిపోయిందికాని; ఆ చీలిక శాశ్వతం కావడం అనవసరమే కాదు, అనర్థకమనేదికూడా అందరూ హెచ్చరిస్తున్న విషయమే. ఉద్రేకాలు సమసి, వివేకం వుదయించినప్పుడైనా, ఉభయులూ వాస్తవాలను గుర్తించకుండా పోరనే విశ్వాసం పలువురిలో వుండినది. అటువంటి శుభ పరిణామం ప్రారంభమైంది; దానికి కాంగ్రెస్ హితాన్నేకాదు, దేశ శ్రేయస్సును కోరే ప్రతి ఒక్కరు స్వాగతం చెప్తారు.

అధికార కాంగ్రెస్ అభ్యుదయమైనదని, సంస్థాకాంగ్రెస్ అభివృద్ధి నిరోధకమైందని భావించడం అవివేకమైన విషయం. అధికార కాంగ్రెస్ నాయకులందరూ సోషలిస్టు భావాలు కలవారని, ప్రగతికాములని; సంస్థా కాంగ్రెస్ నాయకులు సోషలిజం వ్యతిరేకులని, పురోగామ ప్రతిబంధకులని భావించడంకూడా పొరపాటు. ఆ కాంగ్రెస్‌కాని, ఈ కాంగ్రెస్‌కాని తీర్మానాల్లో, మాటల్లో అరచేతిలో సోషలిజం వైకుంఠాన్ని చూపేవే. ఆచరణలోని విఫలతకు సమష్టిగా బాధ్యులవుతారుకాని, వ్యక్తిగతంగా ఏ ఒక్కరిని నిందించలేము. అధికార కాంగ్రెస్‌లో అతివాదులున్నారు, మితవాదులున్నారు, మార్పును వ్యతిరేకించేవారున్నారు; సంస్థా కాంగ్రెసూ అంతే. పదవుల పోటీలో వచ్చిన విభేదాలను, సిద్ధాంతాల భేదంగా చిత్రించుకొని, ఒకరిమీద ఒకరు దుమ్మెత్తిపోసుకొని ఇరువురూ నగుబాట్ల పాలయ్యారు, బలహీనులయ్యారు. ఈ వాస్తవాన్ని ఇరువర్గాలవారూ గుర్తించ ప్రారంభించడం ముదావహమైన విషయం.

ప్రధాని ఇందిరాగాంధీ అభ్యుదయదాయకమైన శాసనాలు చేయడానికి, చర్యలు తీసుకోడానికి కాంగ్రెస్‌లోని వృద్ధనాయకులు అడ్డుపడుతున్నారని ఆరోపించి, సర్వాధికారాలు తన హస్తగతం చేయమని ప్రజలను కోరింది ప్రజలు నిజమేననుకున్నారు: ఆమెకు పట్టాభిషేకం చేశారు. కాని ఏమిజరిగింది? పేదవాడికి జీవం వచ్చిందా? ఇల్లు వచ్చిందా? పస్తులేకుండా తినడానికి తిండి లభిస్తున్నదా? ఏ వస్తువైనా కొరతలేకుండా దొరుకుతున్నదా? ధరలు తగ్గాయా? సామాన్యుడిబ్రతుకు తేలికైందా? అవినీతి తగ్గిందా? లంచగొండితనం పోయిందా? పాలనా సామర్థ్యం పెరిగిందా? -ఏమీలేదు. పైపెచ్చు సమాజంలోని ప్రతిఒక్కడి బ్రతుకు దుర్భరమైంది. ఆవేదన, ఆందోళన పెచ్చుపెరిగిపోయింది. అక్రమార్జనలు మితిమీరి జరుగుతున్నవి. అణగారిపోయేవారు అణగారిపోతూనే వున్నారు. ప్రధాని ఇందిరాగాంధీ సోషలిజం మిథ్య అని ప్రజలకు అనుభవపూర్వకంగా తెలియవచ్చింది. తన సోషలిస్టు కార్యక్రమానికి వృద్ధనాయకులు అడ్డుపడుతున్నారనేది కేవలం ప్రచారానికి చేసిన అసత్య ఆరోపణని కూడా తేలిపోయింది. ఇంతకూ చెప్పవచ్చిందేమంటే వాళ్ళు కొత్తకాంగ్రెస్‌వారుకాని, పాత కాంగ్రెస్‌వారుకాని సంస్థ తీర్మానాలను ఆచరణలో పెట్టడంలో విఫలమైనారని, ఇందులో తేడాలు లేవని, ఇద్దరి సోషలిస్టు స్వభావం ఒకటేనని చెప్పడమే మా వుద్దేశ్యం.

కాంగ్రెస్ రెండుగాచీలి ఒకదానికొకటి ప్రతిపక్షం అయినందువల్ల, రెండూ బలహీనమైపోయాయి; ప్రతిపక్షాలకు పట్టు దొరికింది. ఈ చీలికవల్ల మరింత దెబ్బతినిపోయింది పాత కాంగ్రెస్. రెండు కాంగ్రెస్‌లు అనేవరకు ప్రజలు తికమక పడ్డారు. ఇందిరమ్మ సోషలిజంమీద మోజు పడ్డారు. అధికారంలోవున్న కాంగ్రెస్ అసలు కాంగ్రెసనుకున్నారు, దానికే అధికారం యిచ్చారు, పాత కాంగ్రెస్‌ను పూడ్చిపెట్టారు. పాతకాంగ్రెసును దెబ్బతీయడానికి కొత్తకాంగ్రెస్ కమ్యూనిస్టులతో స్నేహం చేయవలసి వచ్చింది; లేనిచెలిమి కోరవలసివచ్చింది; డి. ఎం. కె. వంటి పార్టీలకు అవకాశం కల్పించవలసి వచ్చింది. కొత్తకాంగ్రెస్ మీద ప్రతీకారానికి పాతకాంగ్రెస్ జనసంఘం, స్వతంత్రపార్టీల శరణు జొచ్చవలసి వచ్చింది. కాంగ్రెస్‌కు ఎవరైతే వైరులో, వ్యతిరేకులో ఇరువురూ వారి పొత్తును పెట్టుకోవలసి వచ్చింది. దేశంలోని రాజకీయరంగం అస్తవ్యస్తంగా, అసహజంగా తయారైంది. ఎన్నికలెంకాలు వచ్చినా తమ ఈ లోపాన్ని ఉభయ కాంగ్రెస్ నాయకులు గుర్తించారనే చెప్పాలి. ఇందిరాగాంధీ - కామరాజ్‌ల సంభాషణలు, ఒప్పందాలు ఇందుకు నిదర్శనం.

పాండిచ్చేరి శాసనసభ ఎన్నికలలోను, తమిళనాడులో జరగబోయే పార్లమెంటు ఉపఎన్నికలలోను రెండు కాంగ్రెస్ సంఘాలు కలసి పోటీచేయుటకు ప్రధాని-కామరాజ్‌లు నిర్ణయించుకున్నారు. ఆ రాష్ట్రంలోమాత్రం ఇటువంటి ఒప్పందానికి రావడానికి ప్రత్యేక కారణాలు లేకపోలేదు. తమిళనాడులో కొత్తకాంగ్రెస్ తుడుచుకొని పోయింది; పాతకాంగ్రెస్ శక్తి చాలకుండావుంది. డి. ఎం. కె —అది కరుణానిధిదికాని, ఎం. జి. ఆర్. దికాని—దెబ్బతిన్నట్లున్నది. ఈ పరిస్థితి ఇట్లనే కొనసాగితే కాంగ్రెస్‌కు ఆ రాష్ట్రంలో పుట్టగతులు లేకుండా పోతాయి. తమిళనాడులో కాంగ్రెస్ పూజ్యమైతే, దక్షిణ భారత దేశంలోనే ఉద్రమవుతుంది. ఈ ప్రమాదాన్ని గుర్తించే రెండు కాంగ్రెస్‌సంఘాల విస్తృత విలీనీకరణకు నాందిగా తమిళనాడులో ఒప్పందానికి వచ్చారు. పరస్పరావసరమైన సర్దుబాటు ఇది. తమిళనాడులో కాంగ్రెస్ పునఃప్రాభవానికి రాచబాట ఇది. దూరదృష్టిని ప్రదర్శించిన ప్రధాని ఇందిరాగాంధీని, కామరాజ్‌ను హృదయపూర్వకంగా అభినందిస్తున్నాము.

తమిళనాడులో కలసి పనిచేసుకుంటూ, ఉత్తరప్రదేశ్, ఒరిస్సాలలో ప్రతిపక్షులుగా పోటీ చేసుకోవడం విడ్డూరమైన విషయం. దీని ప్రభావం దానిమీద, దానిప్రభావం దీనిమీద పడితీరుతుంది: ఉభయులకు ఇరు ప్రదేశాలలో నష్టదాయకమవుతుంది. అందువల్ల అక్కడా ఏదోఒక సర్దుబాటుకు రావడం అవసరం. ఇక్కడ ప్రదర్శితమైన వివేకం, రాజనీతిజ్ఞత అక్కడా ప్రదర్శితంకావాలె. ఎక్కడైనా కాంగ్రెస్ ఏకముఖంగా ప్రతిపక్షాలను ఎదుర్కోగలగాలి, అది అనివార్యం. ఆ సర్దుబాటుకూడా ఎంత శీఘ్రంగా జరిగితే, ఇరువురికీ అంత గౌరవం, బలం. ఇందిరాగాంధీ— కామరాజ్ గారలే అందుకు తగినవారు.

జనవాణి

జి. ప. టీచర్ల ఇంక్రిమెంటు గోడు!

పై ఆంధ్ర ఉద్యమపు సుడిగుండంలో నుండి తప్పించుకొని నిబద్ధ-సమ్మెచెయ్యలేదని మొర పెట్టుకున్న—వారికందరికీ జీతాలు ఆ ఉద్యమం తగ్గినమందట అంది ప్రతుకజీవులా అనుకున్నారు. కాని నెల్లూరు జి.ప. టీచర్లకు ఇంక్రిమెంట్లుమాత్రంనిలుపు దల అయి వున్నాయి సంవత్సరంనుండి. సమ్మె చెయ్యలేదని జీతాలు ఇచ్చేసిన తర్వాత ఇంక్రిమెంటు ఇవ్వవచ్చునా కూడదా అన్న సమస్యకు ఇంక తావేలేదు, ప్రత్యేకమైన వ్యక్తిగత దోషాలకు సంబంధించి నిలుపుదల అయితే తప్ప.

మా ఇంక్రిమెంట్ల మాటేమిటి మహాప్రభో అని గుమాస్తా వస్త్రాదులను ప్రార్థించినాంటే—మాకూ మీకూ అందరికీ ఒకేసారి అందుతాయి, సమ్మెలో పాల్గొన్న వాళ్ళ వ్యవహారం తేలనిదే మీ ఇంక్రిమెంట్లకేం తొందర లేదులే— అని దబాయిస్తున్నారని తెలుస్తున్నది. సమ్మెలో పాల్గొనని టీచర్ల ఇంక్రిమెంట్లు ఏవీ ఇవ్వటికి శాంక్షను కాలేదు. మామూలు పరిస్థితుల్లోనే కివార్కు అన్నట్లు "ఆరునెల్లగడువు అర్థంటువనకైతే" ఇంక్రిమెంట్లు శాంక్షన్యు ఇచ్చేటు తర్వాత ఆరునెల్లకు. సంవత్సరం దాటితే అది అరియర్స్ కింద బడి నిల్చిపోయి, ఏదో కొత్త బేర్కన్ వచ్చి మానుకుంటాడు లెమ్మనేదాకాగూడా పోతుంది! ప్రొసీడింగ్సుఅయితే పాటిలు వచ్చేస్తారుగాని, పదార్ధ్యమునుండి టి. ఎ. బిల్లులు మునిగిపోతుంటే పట్టించుకునే నాధుడులేక పోయె!

ఇంక్రిమెంటు వచ్చేలోపల, ధరలు మాత్రం 20,30 శాతాలకు పెరిగిపోతున్న ఈ రోజుల్లో ఇట్లా శాంక్షన్లు మురగబెట్టడం సి. ఆర్. పి. వాళ్ళంత కంటె ఘోరమని మనవి చేసుకుంటున్నాము. వెంటనే సెక్రెటరీగారో, చేర్మన్‌గారో, డి. ఇ. ఓ. గారో, కలెక్టరుగారో—అవసరమైతే అందరూనో-ఇటు దృష్టిసారించి మా మొర ఆలకించగలరని ఆశిస్తున్నాము.

—ఒక ఉపాధ్యాయుడు

పేరు పెద్దది-ఫలితం చిన్నది!

ఎనిమిదేళ్ల క్రితం పెదవంజివాక పేరుతో పోస్టాఫీసు పెట్టారు - చినవంజివాకలో. ఈనాటిదాకా అది అట్లానేసాగుతుంది. అధికార్లు తనిఖీకి వస్తున్నారు, పోతున్నారు; దాని వారికి పెద్ద, చిన్న తేడాలు అర్థమైనట్లులేదు.

ఇదిట్లావుంటే ఇప్పుడు మళ్ళీ పెదవంజివాక పేరుననే చినవంజివాకలో సబ్టెక్ కాలాఫీసు పెట్టబోతారట. పేరు 'పెద్ద'ది, ఫలితం 'చిన్న'ది. పోస్టల్ అధికారులు ఇకనైనా కలదెలుసుకొంటారా?

పెదవంజివాక -పోతురెడ్డి రామిరెడ్డి

మేము-మీరు

సి. డి. ఎం. స్టోర్సు— కొన్ని వివరణలు

నెల్లూరు జిల్లాపరిషత్ సి. డి. ఎం. స్టోర్సు గురించి 'మాటచేత'లో (9 తేది) ప్రచురింపబడిన కొన్ని విషయాలకు సవరణలు, వివరణలు—

1969-70 దాకా స్టోర్సు ఆదాయ వ్యయాలు పోటాపోటీగా సరిపోతుండేవని వ్రాశారు. ఆ సంవత్సరం స్టోర్సు రు 2492-28లు లాభంలో ఉంది. 1970-71 లో రు 889-33 లు నష్టం చూపబడింది. 1971-72 లో మీరు వ్రాసినట్లు కొన్ని సమితులనుండి ఇండెంట్లు రానందున రు 1097 - 23 లు నష్టం చూపవలసి వచ్చింది. 72-73 లో కూడా పై కారణాలవల్లనే రు 20294-03 లు నష్టం వచ్చింది.

ఈ సందర్భంలో కామరాజ్ నాయకత్వ విశిష్టతనుగూర్చి ఒకమాట చెప్పుకోవాలి. తనపార్టీకి ద్రోహంచేసి, ఇందిరాగాంధీకి దాసోహమై, లాలూచీగా వ్యవహరించలేదు. సమానస్థాయిలో, నెట్టింగా, గంభీరంగా మంతనాలు జరిపాడు, ఫలితం సాధించాడు. తనపార్టీ ఎరుగలేకుండా ఈ పని చేయలేదు; పైగా ప్రధానితో తన ఒప్పందానికి తన పార్టీచేత ధ్రువీకరింప చేసుకున్నాడు. వినిమయంగా ఈ కలయిక స్వార్థంతో కూడింది కాదని, దేశ భవిష్యత్తు, కాంగ్రెస్ భవిష్యత్తు దృష్ట్యా తన ధర్మంగా ఈ కర్తవ్యనిర్వహణకు పూనుకున్నానని కామరాజ్ చాటుకున్నాడు. ఇతర నాయకత్వాలకు కామరాజ్ నాయకత్వం భిన్నమైనదని, ఆదర్శమైనదని ఈ సాదృశ్యం ఋజువు చేస్తున్నది. ఈఒప్పందం తమిళనాడుకే పరిమితం కాకుండా, రెండు కాంగ్రెస్ సంఘాలను విలీనంచేసి, సమయుక్త కాంగ్రెస్ ప్రజాశక్తిమై సోషలిజం గమ్యంవైపు చిత్తశుద్ధితో పురోగమించేవరకు కామరాజ్ తన కృషిని విరమించకూడదని కోరుతున్నాము.

1969-70 వివిధ సమితులకు మందులు అప్పుగా సరఫరా చేసినందుకుగాను రావలసిన బాకీలు మొత్తం రు 19528-97 లు. ఈ బాకీలు వసూలైతే ఆదాయవ్యయాల్లో చూపబడుతున్న నష్టానికి జమ అవుతుంది.

పైగా ఈవిధు మందుల తయారీకిగాను 63 వేల రూపాయల మూలికలు కొనటం జరిగింది. ఆంధ్రోద్యమం వల్ల, 72-73కు కొన్న మందుల దినుసులలో 73-74లో మందులు తయారుచేయడం జరుగుతున్నది. అంతేకాని మరొక లక్ష 20 వేలకు ఇండెంట్లు అప్రూవ్ కాలేదు.

లక్షలు వెచ్చించి తయారుచేసిన మందులు గంపలకెత్తి దిబ్బలో పారవేయాల్సిందే అని వ్రాశారు. అటువంటి పరిస్థితి ఏర్పడకముందే కలెక్టరు, జి. ప. ఛెర్మను సమితులు అప్పుతీర్చక-పాత బాకీలున్నా-పూర్తిగా మందులు అప్పుగా సరఫరాచేయమన్నారు. తత్ఫలితంగా ఇప్పటికి రు 26217-20 లకు మందులు సరఫరా చేయబడ్డాయి. ఇండెంట్లు పంపించిన మిగతా సమితులకు కూడా పంపే ప్రయత్నంలో ఉన్నాం. అప్పుఇస్తామంటే అగ్రహారంకూడా కొనవచ్చునే సామెత ఉందికదా! నాలుగేళ్ళుగా మందులన్నీ అప్పులుకూడా మా క్రెడిట్‌నీసిన ద్వారా మందులు పొందగల్గుతున్నాయి.

వ్యాపారం దివాలా తీస్తున్నా స్టాఫును తగ్గించరు—అన్నారు. రావల్సిన బాకీలు వసూలైతే వ్యాపారం దివాలా తీయదు. బాకీలు రైట్ఆఫ్ చేసే ప్రశ్న లేదుగదా! అయినా స్టాఫును తగ్గించడానికి తీవ్రంగా ఆలోచనలు సాగుతున్నాయి.

'సొంతభవనం పెట్టుకోనికూడా కాకుండా గింట్లో కాపురం' ఉంటున్నాం. ఆ విషయమై జి.ప. అధికార్లు ఆలోచన చేస్తున్నారు.

నష్టంగావరిగణించడానికి వీల్లేని దాన్ని కూడా లెక్కలేసి లక్షలు నష్టం అన్నారు.

—కొలవ 10 వ పేజీలో

నిక్సన్ దుంపతెంచేస్తున్నాయి అమెరికన్ పత్రికలు!

నిక్సన్ దుంప తెంచేస్తున్నాయి అమెరికా పత్రికలు. ఏ పత్రిక చూచినా వాటర్‌గేట్ ఉదంతమే, రాజీనామా, అభిశంసనల నినాదమే! అభిమాన దురభిమానాలైవు, మనవాడు తనవాడు అనే భేద భావాలైవు, పక్షపాత వైఖరుల్లేవు. అందరిదీ ఒకేమాట, ఒకేబాటగా ఉంది; ఊదరపెట్టేస్తున్నాయి! నిక్సన్ మహా మూర్ఖుడుగా ఉన్నాడు. లేకపోతే, ఒక మోస్తరు మనిషే అయివుంటే ఈగలబాధకీన్నారైపోయి, వైట్ హౌస్ ఖాళీచేసి ఉడాయించేసి ఉండేవాడు!

నాలుగేళ్ళనాటి లెక్కల ప్రకారం అమెరికాలో 1700 దినపత్రికలు, 9500 వారపత్రికలు, 9 వేల పీరియాడికల్స్, 7 వేల బ్రాడ్‌కాస్టింగ్ స్టేషన్లూ వున్నాయి. ఇవతల నాలుగేళ్లలో ఈ అంకెలింకెంత ఎత్తుకు పెరిగాయోమరి! ఆ పత్రికలన్నిటినీ చూచే భాగ్యం మనకులేదు; అది వీలయ్యేదీ కాదనుకోండి. ఐనా బహుళ ప్రచారం కల్గి, ప్రపంచ వ్యాప్తంగా సర్క్యులేషన్ ఉన్న ప్రధానమైన పత్రికల్ని చూస్తుంటే, అవి ఎంత చిత్తశుద్ధితో, ప్రజాస్వామ్య వ్యవస్థ పరిరక్షణా దీక్షతో పని చేస్తున్నాయో అనిపిస్తుంది.

'వాషింగ్టన్ పోస్టు' పుణ్యమా అని వాటర్‌గేట్ వ్యవహారం వెలుగులోకివచ్చిన తర్వాత, పత్రికలు రకరకాలుగా రియాక్టు అయ్యాయి. కొన్ని దాన్నొక పెద్దసమస్యగా తీసుకొని నిక్సన్ నైతిక విలువల్ని ప్రశ్నించాయి. మరికొన్ని నిక్సన్‌కు దాంతో ఏమీ సంబంధంలేదని, అకారణంగా ఆయన రాజీనామా చేయాల్సిన అవసరంలేదని వాదించాయి. ఐతే క్రమేణా నిక్సన్ వైఖరి, ఆయనచేతలు అన్నిపత్రికలకూ విమర్శనీయాలయ్యాయి. మొదట మొదట నిక్సన్ పట్ల సానుభూతిచూపిన పత్రికలుకూడా రానురానూ ఆయన చర్యలను నిరసించాయి.

మొదట సెనెట్ వాటర్‌గేట్ కమిటీకి



గాని, స్పెషల్ ప్రాసిక్యూటర్ ఆర్చిబాల్డ్ కోక్సుకుగాని టేప్స్ యివ్వడానికి నిక్సన్ నిరాకరించినపుడు ఆయనకా హక్కుందని పత్రికలు భావించాయి. తర్వాతఒక్క జడ్జి మాత్రమే ఆ టేప్స్ వినవచ్చునని కోర్టు తీర్పుయిచ్చింది. దానిమీద నిక్సన్ సుప్రీం కోర్టుకు వెళ్ళివుంటే ఏ బెడదా వుండేది కాదేమో! నిక్సన్ ఆపని చెయ్యకుండా కోక్సుమీద ధ్వజమెత్తాడు. అతన్ని పదవి నుంచి తొలగించాడు. అక్కణ్ణుంచి రాజీనామాలు, నిరసనలపరంపర ప్రారంభమైంది. చివరికి నిక్సన్ అసలా టేపులు లేనేలేవుపొమ్మనడంతో అమెరికా అగ్గిమీద గుగ్గిలమైపోయింది.

నిక్సన్‌ను బలపర్చే 'న్యూస్' పత్రిక కూడా – "To spare the nation three more years of turmoil and political vendetta" ఆయన రాజీనామాచేయడమే తక్షణ కర్తవ్యం అన్నది.

మితవాద పత్రిక 'నేషనల్ రెవ్యూ' దేశం యావత్తూ సంక్షోభపరిస్థితుల్లో వుందని, మెజారిటీప్రజల అభిప్రాయాన్ని మన్నించి నిక్సన్ పదవినుండి తప్పుకోవాలని సూచిస్తూ, నిక్సన్ రాజీనామా చేసి తీర్తాడని జోస్యంకూడా చెప్పింది.

'కాన్‌స్టిట్యూషన్'అనే పత్రిక టేపులు లేవనడం "Preposterous coax" అని అభివర్ణిస్తూ, 200 మంది రాజకీయ పండితులు ఒకవర్గంగా ఏర్పడి నిక్సన్ మీద అభిశంసనతెచ్చేందుకు ప్రయత్నిందా లన్నది.

'టైమ్' పత్రిక గతవారం 'అధ్యక్షుడు రాజీనామాచేయాలి' అనే శీర్షికతో పెద్ద ఎడిటోరియల్ రాసింది. 'టైమ్' 50 ఏళ్ళ చరిత్రలో ఎడిటోరియల్ రాయడం అదే ప్రథమం.

"We consider the situation unprecedented, the issue so

–తరువాయి 9 వ పేజీలో

ఉన్నమాట–

- ఇందిరాగాంధీకి జేజేలు చెప్తాను–జన్మదినోత్సవానికికాదు; జన్మదినోత్సవం జరుపుకోనందుకు!
- కారు వాడకందారునైనందుకు విచారిస్తున్నాను, చెంపలేసుకుంటున్నాను!

ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ ఆదర్శప్రాయురాలు – మందిలోను, చెడ్డలోను కూడా!

19 తేది ఆమె జన్మదినం; 55 నిండి 56 వ ఏట ప్రవేశించింది. తన జన్మదినాన్ని ఆమె అజ్ఞాతంగా జరుపుకొంది. అఖిల భారత కాంగ్రెస్‌సంస్థ కార్యాలయంలో ఏర్పాటు చేయబడిన జన్మదిన సభనుకూడా ఆమె రద్దు చేయించింది. ఇందిరాగాంధీ జన్మదినమంటూ దేశంలో ఎక్కడా జరగలేదు. ఈ నిరాడంబరతవల్ల ప్రజలదృష్టిలో ఆమె అంతస్తు ఎంతనో పెరిగిపోయింది. శతమానం భవతి అని అందాం!

జన్మదినోత్సవాలనేవి చుప్పనైపోయాయి. అందులోను అధికారంలో వున్నవారి జన్మదినోత్సవాలంటే మరీ హీనం. జాతిపిత మహాత్ముని జయంతే లాంఛనమై పోయింది. ప్రేమతో, భక్తితో, కృతజ్ఞతతో గాంధీజీని సంస్మరించలేకపోతున్నది ఈజాతి; కేవలం ప్రభుత్వ సంస్థలు, పాఠశాలలు నిర్బంధంగా జరిపే సాంవత్సరీకం అయిపోయింది గాంధీ జయంతి. నవభారత నిర్మాతగా, శాంతి దూతగా పేర్కొనబడుతున్న నెహ్రూజీ జయంతి అట్లనే తయారైంది. దేశసమైక్యతను, సమగ్రతను కాపాడిన వుక్కుమనిషి సర్దార్ పటేల్, భారతరిపబ్లిక్ ప్రథమాధ్యక్షుడు రాజర్షి డాక్టర్ రాజేంద్రప్రసాద్‌వంటి మహనీయులనుదేశంఅసలేమరచిపోయింది. అధికారంలో వున్నవారిని, ఆ పదవులలో వున్నంతకాలం ఆరాధించడానికి అలవాటు పడిపోయారు జనం. పదవినుండి తొలగిన తర్వాత వారిముట్టూ ఈగలు ముసరడం తప్ప, మనుషులు వుండడంలేదు. నాయకత్వాలవలెనే, ప్రజల ప్రేమాభిమానాలూ కృత్రిమమై పోయాయి.

ఈ నగ్నసత్యాన్ని గుర్తించే శ్రీమతి ఇందిరాగాంధీ తన జన్మదినోత్సవాన్ని జరపకుండా నిరోధించి వుంటుందని నా అభిప్రాయం. ఆమె ఎంత వివేకవంతురాలో, వాస్తవిక దృక్పథంగల రాజకీయ నాయకురాలో దీనివల్ల స్పష్టమవుతుంది. ఆమెకు మనస్ఫూర్తిగా జేజేలు చెప్తాం!

• • •

పెట్రోలు నిత్యజీవితావసర వస్తువు కాదు– అని నిర్ధారించేశారు ప్రభువులు. అంటే ఇది సామాన్య ప్రజలకు సంబంధించిందికాదు; ధనవంతుల వస్తువు; అందువల్ల ధర ఎంత పెంచినా బాధలేదు అని వారి అభిప్రాయమన్నమాట. చేసిన పనిని సమర్థించుకోడానికి ఏదైనా చెప్పితీరాలి. సామాన్య ప్రజలనేవాళ్ళు ఈ దేశంలో ఎంతపాపం చేసినవాళ్ళో అనిపిస్తుంది.

పెట్రోలు వుపయోగించేది ధనవంతులే అన్నప్పుడు ఎదురుచెప్పే లాభంలేదు. తెలియక చెప్పే మాటైతే, ఒప్పించడానికి, సమాధానపరచడానికి ప్రయత్నించడంవల్ల ప్రయోజనముంటుంది. కాని కారు ఈనాడు ధనికులకేకాదు, అందరికీ అవసరమైన రవాణా అనేది తెలిసి ఈ విధంగా వాదిస్తున్నారంటే ఏమనుకోవాలి? నిజమే; ధనికులుతప్ప కారుకొనలేరు. కాని కారును అవసరానికి వుపయోగించుకోడానికి ధనికుడే కానక్కరలేదు; ఒక్కో సమయంలో దరిద్రుడు కూడా వుపయోగించుకుంటున్నాడు. అధికార జీవిత సంవత్సరాల్లో, మధ్యతరగతివాళ్ళలోకూడా ఎంతోమంది కారుయజమానులయ్యారు. వీరు భరించగలిగి కార్లు కొనలేదు; అవసరంకొద్దీకొని, కారుతో సతమతమౌతూ, బాధపడుతున్నారు. జీవితకాలంలో సంవత్సరానికి రెండుమూడుసార్లు పెంచబడుతున్న పెట్రోలు ధరలతోనే సతమతమైపోతున్నారు; పెరుగుదలకు ఏడుస్తున్నారు.

ఎక్కడివరకో ఎందుకు–ఈ 'యథార్థవాది'కూడా కారు వినియోగదారే; స్వంతదారుకాదు. హోదాకో, విలాసానికో కారులో తిరగడంకాదు; ఇప్పుడుకు దూరం కాబట్టి ఆఫీసుకు రావడానికి, పిల్లలను స్కూళ్ళకు తీసుకరావడానికి అవసర



56 జేజేలు!

మైంది. బస్సులలో రావచ్చుకదా? అవమానమేమీలేదు; కాని బస్సుల్లో నాది పోవడానికి సందేది? పైగా, బస్సు ప్రయాణం ఆడవాళ్ళకు అర్థంగాలేదు. ఇన్ని ఇబ్బందులతో అవసరంకొద్దీ డ్రైవరు కూడా లేకుండా ముక్కుతూ మూల్గుతూ కారు నిర్వహించుకుంటున్నాడు వీడు. ఇటువంటివాళ్ళుకూడా, కారు నడుపుకున్నంత మాత్రాన, ధనికుల క్రిందనే పరిగణించబడతారు కాబోలు! ఇటువంటివాళ్ళే అసంఖ్యాకంగా వున్నారంటే అసత్యంకాదు. ధనికులపేరుచెప్పి, ఇటువంటి దరిద్రులను కూడా దెబ్బతీస్తున్నది ఇందిరాగాంధీ సోషలిస్టు ప్రభుత్వం.

యథార్థవాది

ఇప్పుడు మాలోటి వాండ్లకు మార్గాంతరంలేదు; కారు వదిలేసి ఇంకేదైనా దారి చూచుకోక తప్పదు. కాని ఆకార్లు ఎవరు కొంటారు? ప్రభుత్వం ఆ పాతకార్లన్నీకనీ కొని సహాయపడగలిగితే, పెట్రోలు ధర పెరుగుదల సంగతి మరచిపోతాం! వెటకారానికి చెప్పేమాటకాదిది; నిజంగానే, దృఢంగానే చెప్తున్నాను. ప్రభుత్వం కొనలేకుంటే జాతీయ బ్యాంకుల ద్వారానో, ఇన్సూరెన్సు కంపెనీలద్వారానో వాటి ఖరీదు చెల్లింపచేయుండి; సంతోషిస్తాము; ఏదో బండిమీద్దెక్కని కాలం వెళ్ళబోసుకుంటాం!

పెట్రోలుధర ఇంత విపరీతంగా పెంచడానికి కారణం–వాడకం తగ్గించవేయటానికే నని చెప్పారు. వాడకం తగ్గించవేయడానికి ధర పెంచడం ఎందుకు? –ఒక్కో వాహనానికి ఇంతని పెట్రోలు కోటా నిర్ణయించి, ఆ విధంగా వంపకంచేస్తే పోదూ? ధరలు పెంచడము, పన్నులు పెంచడము తప్ప ఇటువంటిపనులుచేసే సమర్థతలేదు ప్రభుత్వానికి! తన అశక్తతను కప్పిపుచ్చుకోడానికి, ప్రజలమీద ఈ విధంగా బనాయించడం అలవాటై పోయింది.

–తరువాయి 9-వ పేజీలో

బ్రెజ్నెవ్ రాకలోని ప్రాముఖ్యత?

ఈ పంక్తులు పాఠకులకందిన రెండు రోజులకు ఒక మహానాయకుడు మన దేశానికి వేంచేస్తాడు. దీని ప్రాముఖ్యమేమి?

1956 లో ఈయన పూర్వులు ఈ దేశానికి వచ్చివుండిరి. వారే క్రుశ్చేవ్-బుల్గానిన్ గారలు. అప్పుడు మన దేశపరిస్థితి ఎట్లుండెనో జ్ఞాపకం వున్నదా? మహారాష్ట్రం ప్రత్యేక రాష్ట్రం కావలెననే ఆందోళన విజృంభించి విధ్వంసకచర్యలు విపరీతంగా జరిగినవి. ఐనప్పటికీ, బొంబై నగరంలో సోవియట్ రష్యానాయకుల సత్కారం ఘనంగానే జరిగింది.

ఇప్పుడు మనస్థితి ఎట్లున్నది? 17 సంవత్సరాలైన తర్వాత, ఐయిదవ పంచవర్ష

చుండి జగన్నాథం

ప్రణాళికలోని అంశాలు జాగ్రత్తగా చర్చించేసమయంలోమనమెక్కడున్నామో? 42 శాతం వుండే మన నిరుపేదల–అస్థిపంజరాల విషయం వాడిలోకి రాదనుకొండి, మిగిలినవారికి లభించిందేమిటంట్యా అంటే ఆకాశాన్నంటే ధరవరలు! మనం ఇంత బాధపడుతున్నా, ఓర్చుకుని, అతిథి సత్కారానికి ఎట్టి లోపం రాకుండామాత్రం చూస్తాం. అది మన సంప్రదాయం, సత్ సంప్రదాయం, ధర్మం, మానవధర్మం.

ఇంకొక విషయం. 1956 లో వచ్చిన మహానాయకులు అమెరికన్లవద్ద, పాశ్చాత్య రాజ్యాల వద్ద సాయం పొంది అభివృద్ధి పాలు కావద్దని మనకు సలహాయిచ్చి వెళ్ళినారు. ఆ ప్రచారానికే వారు వచ్చినట్లుగా బహిరంగసభలలో ఆ ప్రస్తావనపై ప్రసంగించేవారు.

అది నాటిమాట. నేడో? మనవద్దకు వచ్చే మహానాయకుడు అమెరికావెళ్ళి తన దేశానికి ఆ దేశానికీమధ్య గొప్పమైత్రిని పొందించుకుని వచ్చినాడు. అంతకుముందే రష్యా అమెరికానుంచి అధికమైనఆహారాన్ని కొనుగోలుచేసుకున్నది. అందులోనుంచే మనకింత యిచ్చింది. మైత్రిద్వారా అనేక విధాల అమెరికా రష్యాకు ఆర్థికంగా సాంకేతికంగా సాయపడవలసినట్లు ఒప్పందం కుదిరింది.

ఆ మైత్రిని పశ్చిమాసియా రంగాన ఉభయరాజ్యాలు రుజువుచేసినవి. ఈజిప్టు-అమెరికాల సంబంధాలు మెరుగవుతున్నవి. ఇజ్రాయిల్–రష్యా దౌత్యసంబంధాలుకూడా పునః అమలులోకి వస్తవని వినికిడి. అరబ్బులు అమెరికాను, యూదులు రష్యాను విశ్వసిస్తేనే, ఆరంగాన నిజమైన శాంతి ఏర్పడేటట్లున్నది. అందువలన అమెరికా–రష్యాలు గతం గతమని భావించి అరబ్బులను, యూదులను సమానంగా పరిగణించి, ఉభయులనుకల్పివేస్తున్నారు. ఇదిన్యాయం, నిర్మాణాత్మకం. ఇట్టి చర్యలలో మార్షల్ టిటో (యుగోస్లావియా) మహాశయుణ్ణి కూడా కల్పుకుంటున్నారు.

ఇటువంటి చరిత్రగల బ్రెజ్నెవ్ మహాశయునిరాకకు మనమందరం స్వాగతం పలకవలసిందే.

మన బాంగ్లాదేశ్ యుద్ధంలో సమయానికి మనకు పెద్దఅండగా నిలిచిన రాజ్యపు నాయకుడే ఈయనగనక సహజంగా మనం పరమానందభరితమై సత్కరించవలసివున్నది.

ఇంతేగాక ఈయన రాజ్యమే మన భారి పరిశ్రమలకు సాయంచేసినది, చేస్తున్నదని మరువరాదు.

మన సత్కారలాంఛనాలలో ఎట్టిలోపం వుండకపోయినప్పటికీ మనము, అతిథిగా వచ్చిన మహాశయుడు ఏదివర్ణించినా అటు అమెరికాను, ఇటు చైనాను మనసులో వుంచుకోక తప్పదు.

అమెరికా రష్యాతో పూర్తిగా కలిసిపోతున్నదని గొడవచేసిన చైనా బాధను ఉపశమింపచేయడానికిగానూ అమెరికా విదేశాంగ మంత్రి చైనాకువెళ్ళి మావో, చౌ-ఎన్‌లాయ్ గారలతో సంప్రదించి వచ్చిన సంగతి చదువరులెరుగుదురు. ఒక రాజ్యపు విదేశాంగమంత్రికి స్వయంగా మావో అందజేసిన సన్మానం అపూర్వమైనదట. ప్రధానమంత్రి చౌ-ఎన్‌లాయ్‌తో గంటలతరబడి కొన్నిరోజులు అమెరికా విదేశాంగ మంత్రి చర్చించడంకూడా అపూర్వమేగదా! రష్యాతో ఏరాజ్యం కలిసినా చైనా ఎంతశ్రద్ధగా, వేయికండ్లతో దానిపరిణామాన్ని అహర్నిశం కనిపెడ్తూ, తనకుకలిగే సంశయాలకు సమాధానాలు వచ్చేవరకు ఆ రాజ్యం ఎంత అశాంతిని పొందుతూ వుంటుందో ఇందుమూలాన మనకు తెలుస్తుంది.

చైనా పాకిస్థాన్ మధ్యవర్తిత్వంతో అమెరికా సఖ్యాన్ని పొందడం– రష్యాను మనకు దగ్గరగాచేర్చి, మందితరుణంలో మనకు– ఆ రాజ్యపు ఆధారం గ్యారంటీ చేసినసంగతి మనమెరుగుదుము. అది సంభవం కాగానే మనపై మరింత క్రోధం కలిగి బాంగ్లాదేశ్ విమోచనాన్ని సైతం కాదని పాకిస్థాన్ వైపుకే చైనా మొగ్గింది. చైనా అనుకూలురనబడేవారే బాంగ్లాదేశ్‌లో విధ్వంసకచర్యలకు దిగితే, కమ్యూ

–తరువాయి 9 వ పేజీలో

ఒంగోలు సబ్ కోర్టులో

ఓ. ఎస్. 58/1958 ఇ. పి. 306/1970

వేంగాని రేపి పిన్నగరాయుడ్డి వగైరాలు—
—డిక్రీహోల్డర్లు

సుంకర రామిరెడ్డి వగైరాలు—
—జడ్జిమెంటుడెట్టర్లు

పర్చూరావుపేట డిస్ట్రిక్టు రిజిస్ట్రేషన్, ఒంగోలు డిస్ట్రిక్టు అద్దంకి సబ్ రిజిష్ట్రరులో చేరిన కొలవకూరు గ్రామములోని జడ్జిమెంటు డెట్టర్ల తాలూకు వేలం వావలసిన స్థిరాస్తి వివరం—

(1) సర్వే నెం 788/2 రు. యు 6-52 సెంట్లలో [తూ] డొంక, [ద] యుంగా కోట్లింగం వగయిరాలు, [ప] యుంగాల వెంకటేశ్వర్లు, [వు] గుర్రం మల్లయ్య యీ హద్దులలోని యు 2-17 సెంట్లు లేక 0-877 హె. కొరుమెరక-

డిక్రీహోల్డరు కిమ్మతు: రు 500/—
అమీనా కిమ్మతు: రు 2000/—

(3) సర్వేనెం 218 యు 10-12 ట్లలో [తూ] డొంక, [ద] [ప] దానరి లక్ష్మయ్య [ఉ] చల్లా పున్నయ్య. యీ హద్దులలోని యు 3-51 ట్లు లేక 1-420 హెక్టారులు కొరుమెరక-

డిక్రీహోల్డరు కిమ్మతు: రు 500/—
అమీనా కిమ్మతు: రు 3000/—

(5) సర్వేనెం 238 యు 15-26 ట్లలో [తూ] యీ నెంబరు మానం వెంకయ్య, లక్ష్మయ్య, [ద] మిర్యాలకోటయ్య, అయ్యవారప్ప, [ప] గుర్రం వెంకయ్య భూమి. [ఉ] మానం లక్ష్మయ్యభూమి. యీహద్దుల లోని యు 7-63 సెంట్లు లేక 3-084 హె. కొరుమెరక-

డిక్రీహోల్డరు కిమ్మతు: రు 700/—
అమీనా కిమ్మతు: రు 4000/—

(7) సర్వేనెం 297 యు 14-62 ట్లలో [తూ] నిలంరాజు శ్రీనివాసరావు, [ద] కోట పున్నయ్య, ఆదినారాయణ వగైరాలు, [ప] దాశా అయ్యపరెడ్డి భూమి, [ఉ] దుర్గ చినసుబ్బయ్య యీ హద్దులలోని యు 1-86 ట్లు లేక 0-751 హెక్టారులు కొరుమెరక-

డిక్రీహోల్డరు కిమ్మతు: రు 200/—
అమీనా కిమ్మతు: రు 1500/—

(8) సర్వే నెం 410 యు 5-66 ట్లలో [తూ] డొంక, [ద] కత్తిపిరయ్య భూమి, [ప] గూడా హనుమారెడ్డి భూమి, [వు] దూర్ల చినసుబ్బయ్య భూమి యీ హద్దుల లోని యు 2-83 సెంట్లు లేక 1-143 హె. కొరుమెరక.

డిక్రీహోల్డరు కిమ్మతు: రు 500/—
అమీనా కిమ్మతు: రు 2500/—

(9) సర్వే నెం 495 యు 4-15 ట్లలో [తూ] శ్రీ రామలింగస్వామివారు, [ద] కత్తి పిరయ్య భూమి, [ప] డొంక, [ఉ] దూర్ల చినసుబ్బయ్య భూమి. యీ హద్దుల లోని యు 0-55 సెంట్లు లేక 0-224 హె. కొరుమెరక.

డిక్రీహోల్డరు కిమ్మతు: రు 50/—
అమీనా కిమ్మతు: రు 500/—

(10) సర్వేనెం 295 యు 10-70 ట్లలో [తూ] తానికొండ పిరప్ప భూమి, [ద] ముప్పవరంవెళ్ళే డొంక, [ప] యీనెంబరు లోని పోలూరి ఆదినారాయణగారి భూమి, [ఉ] నిలంరాజు శ్రీనివాసరావు. యీ హద్దులలోని యు 3-75 సెంట్లు లేక 1-517 హెక్టారులు కొరుమెరక.

డిక్రీహోల్డరు కిమ్మతు: రు 200/—
అమీనా కిమ్మతు: రు 3000/—

షెడ్యూలు ఆస్తిమీద పరాధీనములులేవు—

వేలం తేది : 17-12-1973.
ఫర్దర్ హియరింగ్ : 21-12-1973.

—ఎర్రం సత్యనారాయణ,
డిక్రీహోల్డరు అడ్వొకేటు.

ప్రొద్దు తిరుగుడు- నీటి ఎద్దడిని తట్టుకోగలిగిన నూనెగింజల పంట

● ప్రొద్దు తిరుగుడు తేలిక సేద్యం; మూడు మాసాల లోగా గింజలు చేతికివస్తాయి ఖర్చులు చాలాతక్కువ; కరెంటు కరువును బిల్లులనుతట్టుకోవచ్చు. రసాయనిక ఎరువులు ఎక్కువ పనిలేదు. అందులోనూ నత్రజని మోతాదు పరిమితమైతేనే మేలు; ఈఎరువులకొరతరోజుల్లో అమిత హాయి ఎకరాకు 500 మొదలు 800కిలోల వరకుపండుతుంది; ఖర్చులు తక్కువ; మార్కెట్ ధరనుబట్టి ఎకరాకు వెయ్యి రూపాయలు మిగలవచ్చునని అంచనా; పైగా ఇప్పుడు కొనే వాళ్లు వున్నారు. ఇన్నివిధాల అనుకూలమైన ప్రొద్దుపొద్దు సేద్యాన్నిగూర్చి ఈ వ్యాసం చదవండి. —సం

ప్రొద్దుతిరుగుడు సమశీతోష్ణ మండలములో పండే ముఖ్యమైన నూనెగింజల పంట. ప్రొద్దుతిరుగుడు గింజల నూనెను వంటకు, మందుల తయారీకికూడా ఉపయోగించుతారు. అంతేకాక, సబ్బుల తయారీకి, రంగులు, వార్నీషుల తయారీకి కూడా దీనిని ఉపయోగించుతారు. ప్రొద్దుతిరుగుడు మొదిగింజల నూనెలో ఎ, డి, ఇ విటమినులు బాగావున్నాయి. దీని పిండిలో ప్రోటీనులు 35 శాతమువరకు వున్నాయి. దీనిని పశువుల ఆహారముగా లాభదాయకముగా ఉపయోగించవచ్చును.

శీతాకాలపు పరిస్థితులు సమశీతోష్ణముగా వుండి, నేలలో తగినంత తేమ వున్నప్పుడు ఏడాది పొడవునా ఈ పంటను పండించవచ్చును. శీతాకాలములో హిమతుషారము వున్నచోట ఈ మొక్క పెరుగుదలకు నష్టముకలిగి, పూతకూడా చెడిపోతుంది. ఆకులు నల్లగామారి, చెడిపోతాయి. హిమతుషారము తీవ్రముగా లేనప్పుడు తిరిగి నీరు పెట్టగానే మొక్కలు బ్రతికే అవకాశము వుంది. మొక్కల ఆకులు 5 లేక 6 వరకు వేసిన తొలిరోజులలో గడ్డకట్టే మంచుకు కూడా ఈ చిన్న మొక్కలు తట్టుకొనగలవు. గింజలు మగ్గేసమయములోకూడా హిమతుషారమువలన వాటికి అంతగా నష్టము కలుగదు. కాని, ఆ సమయములో ఎక్కువ వర్షములు, గాలిలో ఎక్కువ తేమ వున్నట్లయితే గింజల నాణ్యత తగ్గి, వాటిలోని నూనెశాతముకూడా తగ్గిపోతుంది.

ప్రొద్దుతిరుగుడు దాదాపు అన్నిరకముల నేలలలోను పండినా, తేమ ఎక్కువగా నిలువచేసుకొనే స్వభావము కలిగిన బరువు నేలలలో ఎంతో మంచి పంటలు పండుతాయి. నీటిముంపునకు ప్రొద్దుతిరుగుడు తట్టుకొనలేదు. అందుచేత నీరు వదిలించుటకు తగిన ఏర్పాట్లుచేయాలి.

దుక్కి, నాటు

నేలను 3 లేక 4 పర్యాయములు దున్ని నేల మెత్తగా వుండునట్లు తయారుచేయాలి.

*** ఐ. సి. ఎ. ఆర్. **

విత్తనములను చల్లే సమయములో నేలలో తగినంతగా తేమ వుండాలి. తగినంత తేమ లేనప్పుడు విత్తనములను చల్లుటకు ముందు నీరుపెట్టాలి.

50 సెం. మీ. దూరముండే వరుసలలో మొక్కకు, మొక్కకు మధ్య 30 సెం. మీ. దూరము వుండునట్లు 3 నుండి 4 సెం. మీ. లోతులో విత్తనములను నాటాలి. ప్రతి కుదురుకు 3 నుండి 4 విత్తనములు వుండాలి. ఒక హెక్టారుకు 10 కి. గ్రా. విత్తనములు సరిపోతాయి. విత్తనములను చల్లుటకు 24 గంటల ముందుగా వాటిని నీటిలో నానబెట్టి, చల్లినట్లయితే అది బాగా మొలకెత్తుతాయని స్పష్టమైనది.

వేరుకుళ్ళ తెగులుకు కారణమైన స్క్లెరోటినా బూజుతెగులు సోకకుండా విత్తనములను చల్లుటకు ముందు ప్రతి కిలోగ్రాము విత్తనములకు 2 నుండి 3 గ్రాముల వంతున బ్రాసికల్ (పిసిఎన్‌బి) తో శుద్ధిచేయాలి.

దక్షిణ భారతములోను, మధ్యభారతములోను ఏదాది పొడుగునా ఈ పంటను పండించవచ్చును.

రకములు

గడచిన దశాబ్దములో న్యూఢిల్లీలోని భారత వ్యవసాయ పరిశోధనా సంస్థలో అనేక కొత్త ప్రొద్దుతిరుగుడు రకములను రూపొందించారు. వీటిలో పనరైన్, అరమరుస్కీ, ఐసి-16-750 రకములు వరుసగా 45, 42, 45 శాతము నూనె నిచ్చి, ప్రసిద్ధిచెందాయి. ఇటీవల వినిమిక్, ఆర్మవరస్కిట్, పెరెడోవిక్, ఆర్మోవర్స్కి రకములు రష్యానుండి ప్రవేశపెట్టబడినాయి. వీటిగింజలలో 40 నుండి 45 శాతము నూనె లభించుతుంది.

ఎరువులు

ప్రొద్దుతిరుగుడు అతిశీఘ్రముగా పెరిగే మొక్క. ఇది నేలనుండి సారమును ఎక్కువగా పీల్చుకుంటుంది. రసాయనిక ఎరువులను వేసినకొలది మంచిపంటనిస్తుంది. ఎక్కువ మోతాదులో నత్రజనిని సరఫరా చేసినట్లయితే ఎక్కువగా కొట్టినను, గింజలలో నూనెశాతము తగ్గిపోతుంది. భాస్వరముద్వారా మంచిఫలితములు కనిపించాయి. భూసారము సామాన్యముగావున్న నేలలలో హెక్టారుకు 60 కి. గ్రా. నత్రజనిని, 60 కి. గ్రా. భాస్వరమును, 40 కి. గ్రా. పొటాషును సరఫరా చేసినట్లయితే మంచిపంట పండగలదు. అన్ని ఎరువులను ముందుగా విత్తనములను నాటే సమయములోనే సరఫరాచేయాలి. ఇతర పంటలకు వలె నత్రజనిని పైన దీసివేయుట ఈపంటకు మంచిదికాదు.

సేద్యం

మొదట ఈ మొక్కలు నెమ్మదిగా ఎదుగుతాయి. ఆ సమయములో ఒకటి.

—8 వ పేజీలో

మారీచీ పరిణయం - వాదోపవాదాలు

ఇది సెట్టివారి ఫోర్జరీయే!

కథాప్రపూర్ణ
శ్రీ నిడదవోలు వెంకటరావు

మోహనాంగి విరచిత 'మారీచీపరిణయము' అను గ్రంథము ఆంగ్లాంధ్ర భాషలలో నున్న ప్రస్తావన వివరణలతో పూర్తిగా చదివాను. గ్రంథ సంపాదకులైన డాక్టరు కావుటూరి వేంకట రామచంద్రరావు గారి నిర్దిష్ట చారిత్రక పరిశోధనా పాటవము నిండుగా సభినందించుచున్నాను. ఈ సందర్భమున నాకనుభూయములైన విషయములను తెలుపుచున్నాను.

శ్రీకృష్ణరాయ తనయ యగు మోహనాంగి 'మారీచీపరిణయము' అను కావ్యము వ్రాయుట నిశ్చితమైన, నిర్వివాదమైన విషయము.

'సమదర్శిని' లో సెట్టి లక్ష్మీనరసింహం గారిచే ప్రకటితమైన మారీచీపరిణయము మాత్రమామెదిగాదు. అది సెట్టి లక్ష్మీ నరసింహము స్వంతరచన; మోహనాంగి రచనగా లోకములో వ్యాప్తి చేయబడినది. దానికి హేతులివి—

ప్రాచీన భాగమునుండి కొంత భాగము ప్రకటించునప్పుడు ప్రకటన కర్త ఆ ప్రబంధమునకు మూలప్రతి-వ్రాతప్రతి-ఎచ్చట లభ్యమైనది తెలుపవలెను. ఇది ప్రాచీన ప్రబంధములు ముద్రించిన వారెల్లరు తప్పక తెలిపినారు. అయితే, సె. ల. మాత్రము ఆ సంగతి యేమియు తెలుపలేదు. పోనిండు. అతడు తెలుపకపోయినను, తరువాతనైన దాని — మారీచీపరిణయము-వ్రాతప్రతి దొరికియున్నదా? అన్న అదియు నాకాశకుసుమమైనది. మదరాసు ప్రాచ్యలిఖిత భాండాగారములో గాని, తంజావూరి సరస్వతీ పుస్తక భాండాగారములోగాని (ఇందులో తెలుగు దేశమున నెచ్చటను కానరాని అపూర్వగ్రంథములున్నవి) ఆంధ్ర సాహిత్య పరిషత్తువారి అముద్రిత గ్రంథభాండాగారమున గాని ఈ కావ్యము వ్రాతప్రతి కానరాలేదు. అందువలన నిది నూత్న సృష్టి. కావ్య భాగములైనను లభ్యము కాలేదు.

'సమదర్శిని' లో ప్రకటితమైన భాగముతప్ప, 'సె.ల' గారు తరువాతి భాగము నెన్నడును, నెక్కడను ప్రకటించి యుండలేదు. ఇదియు కృతి ప్రాచీనము గాదని తెలుపుచున్నది.

క్రీ. శ. 1919 లో మద్రాసు విశ్వవిద్యాలయమువారు సంస్కృతము, తెలుగు భాషలలో నున్న విజయనగరసామ్రాజ్య చారిత్రకాధారములను సేకరించి, మూలముల తోడను, ఆంగ్లవివ్యాఖ్యలతోడను Sources of Vijayanagar History అను గ్రంథము ప్రకటించినారు. అందు కృష్ణరాయల ఆశ్రితులకు సంబంధించిన ప్రబంధములన్నియు నున్నవిగాని 'మారీచీ పరిణయము' మాటయే లేదు. తరువాత అందులో నుదాహరింపబడని ప్రబంధములు, శైలీయుతులు, మున్నగు నాధారములను డాక్టరు నేలటూరు వెంకటరమణయ్య గారు Further Sources of Vijayanagar History అని మూడు సంపుటములు ప్రకటించినారు. ఈరెండింటిలోను మోహనాంగి మారీచీ పరిణయ ప్రసక్తియేలేదు.

మోహనాంగిపేర రచితమైన ఈ కృతిలోని చారిత్రకాంశములేకాక సాహిత్యాంశములున్నియు, కృష్ణదేవరాయలకి చాలా కాలముతరువాతవిద్దియున్నవి. చూడుడు- 10 వ పద్యము-

చ॥ అలికుల మారురే నిత తైల,
ముఖాని కవితోలు

లలిక వీగి ముక్కు తిమ్మకవి శీలను
ముద్దుగుపల్కు, పాండురం
గ విభుని గేయం పవిత్రమునుగల్గు
కవిత్వముతోడ విష్ణుచి
త్తకథ రచించు మల్లనకు, దొరవు
భక్తి నుతించి ప్రమోక్తమిదస్

ఇది క్రీ. శ. 1570 ప్రాంతమున కాకమాని మూర్తికవి రచించిన రాజవాహన విజయములోని ఈ క్రింది పద్యమున కను కరణము—

ఉ. వె॥ అల్లసానివాని అల్లిక జిగిబిగి
ముక్కు తిమ్మనార్య ముద్దుపలుకు
పాండురంగ విభుని పదగుంఫ
నంబును
కాకమానిరాయ! నిన్నె తగురు.

మోహనాంగి మారీచిపద్యముచూచియే, కాకమాని మూర్తి కవి రచించి యుండ గూడదా అని యడుగవచ్చును. కాని అది ఎన్నటికి పొసగదు. ఏలననగా-అల్లసాని వారి అల్లికవిగి, ముక్కుతిమ్మనార్యు ముద్దుపలుకు, పాండురంగ విభుని పదగ్రమ మునుకూడిన కవితతో రాయలు ఆముక్తమాల్యద రచించెననిగదా - పద్యభావము. అది సతరాము అసంబద్ధము. ఆముక్తమాల్యద ఇనుపగుగ్గిళ్ళవంటి కావ్యము. అది నాటికే పామరున నున్నది ఇది యొక ఆంధ్ర విద్వల్లోక మంగీకరించినది. చూడుడు-వేదము వేంకటరాయశాస్త్రిగారి ఆముక్తమాల్యద వ్యాఖ్య. అట్టి కావ్యములో అల్లిక బిగి, ముద్దుపలుకు, పదక్రమము అను మూడు గుణములున్నవనుట హాస్యాస్పదము. వాస్తవముగా కవయిత్రియైన మోహనాంగియే అట్టి వ్రాత వ్రాయునా? ఈ విషయమొక్కటియే కాకమాని మూర్తి కవి పద్యము ననుసరించి ప్రకృత మారీచీ పరిణయ పద్యము వ్రాయబడినదని నిశ్చితము.

పాండురంగ మహాత్మ్య కృతికర్త తెనాలి రామకృష్ణుడుగా నెంతమాత్రమును కృష్ణరాయల సమకాలికుడుగాడు. కృష్ణరాయల సమకాలికుడు తెనాలి రామలింగ కవిగా నున్నప్పుడు తెనాలిరామకృష్ణ కవిగాకాదు.

నేనిసడుమ తెనాలి రామలింగ కవి కృతి ఉద్భటారాధ్య చరిత్రమును విపుల పీఠికతో వెలువరించినాను. అందు తెనాలి రామలింగ, రామకృష్ణుల చరిత్రలు చక్కగా

—8 వ పేజీలో

నెల్లూరు చుట్టుపట్ల

విమర్శకుడు

రామరెడ్డిగారి ఆరోగ్యం

10 తేది అకస్మాత్తుగా అస్వస్థులైన శ్రీ తిక్కవరపు రామరెడ్డిగారు 21 తేది మద్రాసుకు తరలింపబడి, విజయ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నారు. నిన్న రక్తం ఇవ్వబడిందని; రోగనిదానానికి పరీక్షలు జరుగుతున్నవని తెలుస్తున్నది. పరిస్థితి ఆందోళకరంగామాత్రం లేదు.

క్రామేడులకుకూడా పెన్షన్!

జిల్లాలో 18 మంది రాజకీయబాధితులకు నెలసరి పెన్షన్ మంజూరైంది. ఇందులో కమ్యూనిస్టునాయకులైన శ్రీ బస్సా రెడ్డి శంకరయ్య, శ్రీ వీరం రామనాథంగారలు కూడా వున్నారు. కమ్యూనిస్టులయినంత మాత్రాన పెన్షన్ రాకూడదని, పుచ్చుకో కూడదనేది మా వుద్దేశ్యంకాదు; కాంగ్రెస్ వాళ్ళే కాకుండా, వీరూ అంగీకరిస్తున్నారని మాత్రమే! కమ్యూనిస్టులయినంత మాత్రాన దేశభక్తులు కాకుండాపోరు.

ఈ పెన్షన్ల విషయంలో ఎవరైతే నిజంగా జరుగుబాటులేదో, ఎవరైతే దుర్భర దారిద్ర్యాన్ని అనుభవిస్తున్నారో వారికిమాత్రం మంజూరు కావడంలేదు. పెన్షన్ లేకపోయినా లక్షణంగా జరిగే వారికి ఎమర్జంటుగా శాంక్షన్ అవుతున్నది. ఏమిన్యాయం? ఎస్. అన్నపూర్ణాదేవిగారని 'జమీన్‌రైతు' మిద్దెమీద వుంది. ఆమెభర్త స్వర్గీయ ఎస్. బి. ఆచార్య ఆరాధ్యులైన జర్నలిస్టు. ఆయనా, ఆమె, ఇద్దరూ జైలు శిక్ష అనుభవించినవారు. ఆయన మధుర జైలులో వుండినారు. సర్టిఫికేట్ లభ్యం కాలేదు; రికార్డులు లేవట. నిరాధారురాలైన అన్నపూర్ణాదేవికి ఈనాటికీ పెన్షన్ మంజూరు కాలేదు. ఇటువంటి దురదృష్టవంతులు అసంఖ్యాకంగావున్నారు. వీరు ఇట్లా కృశించవలసిందే, వారు అట్లా అనుభవించవలసిందే! వెన్నెలకంటి రాఘవయ్యవంటి పెద్దలు ఇటువంటి నిర్భాగ్యులకు వెంటనే న్యాయం జరిగేట్టు చూడాలని మా విజ్ఞప్తి.

మరొక పరాభవం

ఆమధ్య రాపూరు తాలూకా గ్రామంలో అరెస్టుచేసి తీసుకొస్తుండిన పురుషులను స్త్రీలు అడ్డగించి పోలీస్ కస్టడీనుండి విడిపించుకొని పోయారు. ఇప్పుడు ఉదయగిరి తాలూకా గ్రామంలో పోలీసును ధిక్కరించి అరెస్టు చేయబడిన స్త్రీలను పురుషులు విడిపించుకొనిపోయారు. రెండుదెబ్బలూపోలీస్‌కు పరాభవాలే! అసలు ఇప్పుడు పోలీస్ కానిస్టేబిల్స్ అంటే భయంలేదుసరికదా, గడ్డిపోచకుండే విలువకూడా లేదు. అంత దుల్కనైపోయారు. అది ప్రజలతప్పు కాదు; పోలీసోళ్ళ స్వయంకృతాపరాధం!

ఇక అసలు కథ: ఉదయగిరి తాలూకా నల్లబొత్తులవారి పల్లెలో వివాదంలో వున్న ఒక భూమి కొలతకు పోలీస్ రక్షణతో సర్వేయరు పోయాడు. కొలుస్తుండగా నలుగురు స్త్రీలు వచ్చి, ప్రతిబంధకం కల్పించి, గొల్సు లాగేశారు. హెడ్ కానిస్టేబిల్ ఆ నలుగురు స్త్రీలను అరెస్టుచేసి, స్వంత పూచీమీద విడదల చేస్తానన్నాడు; వారు నిరాకరించారు. తర్వాత ఆ స్త్రీలను గండిపాళెం తీసుకపోయి, స్కూలు కొట్టులో నిగించారట. ఏరుపాటి తిరుపతి వగైరా 25 మంది ఇస్కపల్లి గ్రామస్తులొచ్చి జామీనుగిమీను లేకుండా, కేసుగీసు లేకుండా వారినివిడుదలచేయమని కోరారు. హెడ్‌కానిస్టేబిల్ బెయిల్ లేకుండా విడుదల చేయడానికి నిరాకరించాడు. ముద్దాయిలు ముందు జామీనిచ్చుటకు సిద్ధపడి, తర్వాత మనసు మార్చుకుని, పోలీసోళ్ళను దబాయించి నలుగురు స్త్రీలను విడిపించుకొని పోయారు. హెడ్‌కానిస్టేబిలును కట్టేసి, కర్రతో కొట్టారు. 26 మంది ముద్దాయిలకుగా 22 మంది అరెస్టు గావింపబడినారు. సీతారాంపురం పోలీస్ దర్యాప్తు జరుపుతున్నది. ఎస్. పి., కావలి డి. ఎస్. పి. గారలు నేరస్థలానికి పోయివచ్చారు.

—ఇదీ పోలీస్ కథనం. అనధికారికంగా స్థూలంగా తెలుస్తున్న విషయాలివి: వివాదంలో వున్నట్లు చెప్పబడుతున్న పొలం 7 ఎకరాలు. అనాధీనం. ఆపొలాన్ని తరతరాలుగా ఏరుపాటి వెంకటయ్య కుటుంబం చేసుకుంటున్నారట. గత సంవత్సరం ఇస్కపల్లి పెద్దవారికి ఆ పొలాన్ని లీజు కిచ్చారట. వాళ్ళు విడిచిపెట్టలేదు; వీళ్ళు వదలుకోలేదు. అదీ తగాదా. సర్వేపార్టీ కొలతకు పోయినప్పుడు నలుగురు స్త్రీలు (ఆ పొలంచేసే కుటుంబీకులే) గడ్డి కోసుకుంటుండినారట. అక్కడ ఏమి జరిగిందో, వాళ్ళను అరెస్టు చేయడం, గండిపాళెం స్కూలు కూములో నిగించడం, ఆ సంగతి తెలిసి 50, 60 మందివచ్చి జబర్దస్తీగా వారిని విడిపించుకొని పోవడం జరిగిందట. ఇంతకంటే వివరాలు తెలియడంలేదు.

అదంతాపరే— ఒక హెడ్‌కానిస్టేబిలు, నలుగురు కానిస్టేబుళ్ళు, సర్వేపార్టీ ఇంతమంది మగాళ్ళను నలుగురు ఆడకూతుర్లు అడ్డగించడమేమిటి, గొల్సు పెరుక్కోవడమేమిటి? వినడానికే అసహజంగా, అసహ్యంగాలేదూ?

ఈ సంఘటన తర్వాత కాపోలు ఏరుపాటివారి కుటుంబీకులంతాపోయి ఆభూమి విషయంలో హైకోర్టుస్టే తెచ్చుకున్నట్లు తెలుస్తున్నది.

కసుమూరులో 144 సెక్షన్!

వెంకటాచలం సమీప గ్రామమైన కసుమూరులో 18 తేది 144 సెక్షన్ విధింపబడింది; ఇది డిసెంబరు 9 తేదివరకు అమలులో వుంటుంది.

అవూరి ఉరుసులో పుత్ర్వము బయలుదేరేటప్పుడు ఒక కుటుంబంవారికి పూలమాల వేయడం రివాజట. ఆ మర్యాద పొందుతుండిన కుటుంబీకుడు మునిసిఫ్ వుద్యోగంనుండి సస్పెండ్ చేయబడగా, ఆ స్థానంలో మునసబు అయినవ్యక్తి ఆ మర్యాద తనకు జరగాలన్నాడట. ఈ గొడవలో ఏర్పాటైన పుత్ర్వం నిలుపబడింది; మళ్లీ గొడవలేమీ జరగకుండా 144 విధింపబడింది. అనాదిగా అందు మర్యాద పొందుతుండిన కుటుంబం మత్త రాచకులస్తులది: రెండవది కమ్మవారు.

ఎంతపెద్ద సమస్యో చూడండి! నిరర్థకమైన విషయాలమీద మనవారికి పట్టుదలలెక్కువ!



పుణ్య మరణం

భౌతికకాయానికి మరణమొక పవిత్ర పరిణామం; దేవాలయంలో, దైవప్రార్థనా సమయంలో కన్నుమూయడం పుణ్య మరణమనే అనాలి. వాకాడు ఎస్. ఎ. ఎల్. సి. ఇ. ఎఫ్. హైస్కూలు టీచరు, సౌమ్యశీలి, దైవభక్తి తత్పరుడు శ్రీ వి. రాజరత్నం (51) 18 తేది చర్చిలో దైవ ప్రార్థనా ప్రసంగంచేస్తూ హఠాత్తుగా మరణించాడు. నోట్లోమాట నోట్లోవుండగానే జీవుడు వెళ్లిపోయాడు. ఎంతప్రశాంతంగా ప్రార్థన చేస్తుండినాడో అంత ప్రశాంతంగానే కన్నుమూశాడు. పరమపదించడమంటేఇదేకాబోలు! ఇంతకంటే మంచిదావు ఏభక్తుడికీ, ఏతపస్వికీ లభ్యంకాదేమో!

రాజరత్నంగారికి భార్య, ఎం. ఎస్‌సి. చదువుతున్న కుమార్తె వున్నారు. వారికి మా సానుభూతి.

నరసారెడ్డిఖండ్రిక హరిజనులు

తుమ్మూరు సమీపం నరసారెడ్డి ఖండ్రికలో హరిజనుల ఇండ్లు నేలమట్టం చేయబడిన సందర్భంలో తుమ్మూరు గ్రామమునసబు, కరణము అరెస్టు గావింపబడినారని; ఖండ్రిక రైతులు కొంతమంది పరారీలో వున్నారని తెలుస్తున్నది.

ఇదిట్లావుంటే ఎవరో ఒక ఆమె మహాలక్ష్మమ్మను పూనుకొని ఆ హరిజనవాడకు వచ్చి అక్కడనుండి లేచిపోకుంటే నాశనం చేస్తానంటూ దిందులు తొక్కిందట. వారిని బెదరగొట్టడానికి ఇదొక ఎత్తుగడ కాబోలు! ఈ తాటాకు చప్పుళ్ళకే వారు భయపడుతారా?

ఇంతవరకూ పెద్ద అధికారెవరైనా ఆ వూరికి పోయి విచారించి వచ్చారా?

రిగ్స్ సబ్ డివిజన్

రంగనాయకులపేట గోపురం వీధిలో రిగ్స్ సబ్‌డివిజన్ ఆఫీసుందట. విరివి దాల వాహనాలున్నవట. వాటి నివాసమూ, రిపేర్లు అన్నీ ఆ ఇరుకు వీధిలోనేనట. 18 తేది ఒక రిగ్గును ట్రయల్ చూస్తుంటే వాటర్‌మెయిన్ పగిలి, రెండురోజులపాటు అస్పత్రి పాయలకు నీళ్ళులేవట. 16తేది ఒక ట్యాంకు ఎలక్ట్రిక్ పోల్‌కు గుద్దేసరికి, తీగలుతెగి ఇండ్లమీద పడి, ప్రమాదం మాత్రం తప్పిపోయిందట. అనర్థంగా వున్న ఈ ఆఫీసును విశాలమైన ఇంకో ప్రదేశానికి మార్చమంటారు రంగనాయకులపేట మిత్రసంఘం ఆర్గనైజర్ షేక్ గౌస్ మొహద్దీన్.

ఆమధ్య అప్పయ్యగేటు సమీపంలో తగులబడిపోయిన జీపు వీధిదేనట. ఎందుకు తగులబడిందో మరి!

కాలేజి హాస్టల్ ఎన్నికలు

వి. ఆర్. కాలేజి హాస్టల్ మెస్ కమిటీ ఎన్నికలు చిన్నసైజు ఎం. ఎల్. ఏ ఎన్నికల్లాగా 18 తేది కోలాహలంగా జరిగాయి. విద్యార్థి పరిషత్, స్వతంత్ర అభ్యర్థులు పోటీలువడ్డారు. పరిషత్ అభ్యర్థి కె. రమణయ్య సెక్రెటరీగా ఎన్నికయ్యాడు. బెట్టు గిప్పులుకూడా పేలాయి!

నెల్లూరు బజారు

మొలగొలుకులు	పుట్టి 1!	820-00
దొంగసంబర్లు		720-00
ఐ. ఆర్. 20		660-00
సజ్జలు	,,	850-00
జొన్నలు	,,	1000-00
రాగులు	,,	900-00
వేరుశనగకాయలు 10 కె.జి.		21-00
,, (విత్తనపుకాయ)		30-00

హైదరాబాదు లేఖ

(మొదటిపేజీ కొరవ)

...బొక్కారావు, రామచంద్రారెడ్డిగార్లు పొరపాటు తప్పదు. ఎంతసేపూ సమైక్యవాదులలోనేనా అనే ఆక్షేపణరాకుండా చేయడానికి అంధ్ర, తెలంగాణా వేర్పాటు కాంగ్రెసువాదులనుకూడా పిలిస్తే యీ వారాంతానికి నాయకత్వం సమస్య ఎలా పరిష్కారం అవుతుంది?



మనస్తత్వశాస్త్రంలో పరిశోధన చేసి పి. హెచ్. డి. పొందిన కోవూరియుడు

శ్రీ ఆలూరు వెంకటరామరెడ్డి

హైస్కూలు విద్యార్థుల మనస్తత్వంమీద ఆయన పరిశోధన సాగింది. వెంకటరామరెడ్డి ప్రస్తుతం తిరుపతి యూనివర్శిటీ కాలేజిలో అధ్యాపకుడుగా పనిచేస్తున్నారు.

కేంద్రనాయకుల దృష్టిఅంతా రాబోయే ఉత్తరప్రదేశ్ ఎన్నికలమీదనే లగ్నమయిందని, అందుకని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు నాయకత్వంప్రశ్న వారికి పట్టలేదుగనుక ఇంకా కొన్నాళ్ళు పట్టవచ్చునని, సంప్రతింపుల్లో గడిపినా ఆశ్చర్యపడనక్కరలేదంటారు కొందరు నాయకులు. ఇంతకాలం గడుస్తున్నకొద్దీ పరిస్థితి మరింత అస్థిరమయే ప్రమాదముంది కాని దాపురించితేగాని ఎంతకాలు ఆంధ్ర కాంగ్రెసు నాయకులు ఒప్పుకోనట్లులేదు.

ఏమయినా యీ వారాంతానికి సమస్య పరిష్కారం కాకపోతే లోకసభ పూర్తయ్యే వరకు వాయిదావడవచ్చుకూడా!



వివాహమునకు—ముందు—వెనుక పోయిన యవ్వనమును తిరుగా పొందండి!

మీవ్యాధి ఏరకమైననుదిగులుపడవద్దు. పురుషత్వంతక్కువ ఇంద్రియ బలహీనత, బాల్యంలో వృద్ధత్వం, స్వప్నస్ఖలితశరీర బలహీనత, అజీర్ణం, మలబద్ధకం, శీఘ్రస్ఖలితం మూత్రంలో ఇంద్రియం కలిసిపోవుట, నరముల బలహీనత, వివాహమైనతర్వాత నిరుత్సాహంకలుగుట యిటువంటి గుణములుగలవారు శృంగార రహస్యనిపుణులైన

డా. సూరజ్ చౌదరిగారిని సంప్రదించండి.

సూరజ్ చౌదరి డిస్పెన్సరీ కో-ఆపరేటివ్‌బ్యాంకు మేడమీద.

(మదీనా హోటలుపెను ప్రక్కన) 16/112, ట్రంకురోడ్డు—నెల్లూరు.

రైతు సోదరులకు

వేరుశనగ పంట దిగుబడి పెంచేందుకు

"రైజో" బాక్టీరియా కల్చర్

వాడండి

వేరుశనగ, మినుము, పెసర, అలసందలు, మొదలగు పప్పుధాన్యపు పంటల దిగుబడిని అధికంచేసేందుకు ''రైజో బాక్టీరియా కల్చర్'' వాడండి.

''రైజో'' బాక్టీరియా సూక్ష్మక్రిములు పైనచెప్పిన పంటల వేళ్ళకంతిలలో నివసించి ఈ క్రింది లాభాలను సమకూర్చుతాయి.

1) వాతావరణంలోనిగల నత్రజనిని యీ బాక్టీరియా మొక్కల వ్రేళ్ళలో స్థాపించి, పైరుకు అందేటట్లు సాయపడతాయి. నత్రజని తగినంత లభించుటచేత దిగుబడి అధికమవుతుంది.

2) మొక్కలకు సత్తువనిచ్చేటి కొన్ని రసాయన పదార్థములను తయారుచేసి మొక్కలను ఆరోగ్యవంతముగా వుంచును.

ఇతర వివరములకు క్రిందివారిని సంప్రదించండి.

M/s. శ్రీనివాస సీడ్స్ సప్లయర్స్,

17/117 ట్రంకురోడ్డు - నెల్లూరు-1.

నెల్లూరు, చిత్తూరు జిల్లాలకు అనుమతిపొందిన డిస్ట్రిబ్యూటర్లను సంప్రదించండి.



శ్రీ రామా ఫైనాన్స్ కార్పొరేషన్

శ్రీరంగరాజపురం — నెల్లూరు-2.

బెనిఫిషియల్ కం సేవింగ్ స్కీము

18-వ డ్రా 21-11-73

585 విజయా ఫైనాన్సు కార్పొరేషన్, ప్రొద్దుటూరు
903 కోలం నారాయణరెడ్డి, నెల్లూరు.
279 ఎం. గోపాలన్‌నాయర్, నెల్లూరు.
680 ఎ. వి. సుబ్బారావు, నెల్లూరు.
85 ఆర్. వెంకటేశ్వర్లు, హైదరాబాదు.

శ్రీ రామా స్మాల్ సేవింగ్స్ స్కీము

10-వ డ్రా 9-11-73

44 రాయల్ ఫ్యాన్సీ స్టోర్సు, నెల్లూరు.
1290 శాంతి స్టోర్సు, నెల్లూరు.
806 కె. రాధాకృష్ణయ్య, నెల్లూరు.
889 కె. బాలసుబ్రమణ్యం, నెల్లూరు.
1464 సి. భారతి, నెల్లూరు.
304 ఎన్. నారాయణరావు, నెల్లూరు.
1461 సి. శాంతకుమారి, నెల్లూరు.
500 ఎ. మదనమోహనరావు, నెల్లూరు.
26 ఆదూరు శోభారాణమ్మ, నెల్లూరు.
1895 ఎం. వెంకటేశ్వర్లు, నెల్లూరు.

ఒంగోలు సి. ము. కోర్టు
ఒ. ఎస్. 788/71 = ఇ. పి. 196/72
బోయిని వెంకమ్మ —వాది.
కొమ్మనబోయిన అంజయ్య వగైరా—
—జెడ్డిమెంటుడెటర్లు.

కి. వో. తరపున జె. డి. కొలాదు వేలం కావలసిన స్థిరాస్తి వివరం.

1) నర్సరావుపేట డి॥ రి॥ అమ్మనబ్రోలు సబ్ రి॥ ఉలిచి గ్రామంలో జె.డి.కు హక్కుగల పట్టానెం 264 సర్వేనెం 255/2 యు 4-55 సెంట్లలో యు 0-78 సెంట్లకు హద్దులు—[తూ] కొమ్మనబోయిన సుబ్బయ్య [ద] నల్లమల్లి సుబ్రమణ్యం వగైరా [ప] మద్దిబోయిన సుబ్బారావు వగైరా [ఉ] చెరువు. ఈ హద్దులలోని యు 0-78 సెంట్లలో నమిష్టిన సగం యు 0-39 సెంట్లు లేక 15 ఏర్లు 78 చ. మీ.

కి. వో. క్రయం: రూ 200/-
అమీనా కిమ్మతు: రూ 250/-

2) డిటో- డిటో- డిటో- పట్టానెం 264 సర్వేనెం 255/2 యు 0-02 ట్లకు హద్దులు: [తూ] కొమ్మనబోయిన శ్రీరాములు [ద] గవర్నమెంటు డొంక [ప] చుండు వెంకయ్య [ఉ] కొమ్మనబోయిన శ్రీరాములు— ఈ హద్దులలోని యు 0-02 ట్లలో నమిష్టిన సగం యు 0-01 సెంట్లు. 40 చ. మీటర్లు

కి. వో. కిమ్మతు: రూ 50/-
అమీనా కిమ్మతు: రూ 55/-

3) డిటో- డిటో- డిటో- పట్టానెం 264 సర్వేనెం 255/2 యు 0-30 ట్లకు హద్దులు [తూ] మన్నె వెంకటేశ్వర్లు భూమి [ద] కొమ్మనబోయిన శ్రీరాములు భూమి [ప] కొమ్మనబోయిన సుబ్బారావు [ఉ] చుండు సుబ్బయ్య. ఈ హద్దులలోని భూమి యు 0-30 సెంట్లు లేక 12 ఏర్లు 14 చ. మీటర్లు.

కి. వో. కిమ్మతు: రూ 300/-
అమీనా కిమ్మతు: రూ 360/-

4) డిటో- డిటో- డిటో- పట్టానెం 15 సర్వేనెం 236 యు 5-03 ట్లలో యు 0-60 సెంట్లకు హద్దులు [తూ] బోయిడివెంకయ్య భూమి [ద] కొమ్మనబోయిన అంకమ్మ [ప] గవర్నమెంటు డొంక [ఉ] కొమ్మనబోయిన సుబ్బారావు యీ హద్దులలోని యు 0-60 సెంట్లు లేక 24 ఏర్లు 27 చ.మీ.

కి. వో. క్రయం: రూ 600/-
అమీనా క్రయం: రూ 720/-

వేలం వాయిదా : 21-1-74
పర్చదర్ హాజరింగు : 28-1-74

—మన్నె వెంకటసుబ్బయ్య,
కి. వో. తరపు అడ్వొకేటు

నూజ్వీడుపేట డి. ము. కోర్టులో
ఐ. ఎ. 299/1973 ఓ. ఎస్. 102/1973
నన్నారెడ్డి రామసుబ్బారెడ్డి, సర్పంచ్—
ఉమ్మడి గ్రామపంచాయతీ వగయిరాలు for themselves and as representatives of నరసారెడ్డి ఖండ్రిగ నూజ్వీడుపేట తాలూకా. —పిటిషనర్లు.
ఓడవలూరు వెంకటసుబ్బయ్య వగైరా—
—రెస్పాండెంట్లు.

—నోటీసు—

ఈ నెంబరు పిటిషనుపై వారి తరపున యున్నా కుమ్మరుడుబారా నరసారెడ్డి ఖండ్రిగ గ్రామస్థులందరి తరపుననున్నూ వావా పెద్దలు దాఖలా భూములలో ప్రవేశించి యుండు కట్టుకొనకుండా పర్మనెంటు యింజక్షను మరియావాని సెక్షను 151 కింద కోర్టు వారిని కోరుచూ దరఖాస్తు దాఖలు చేసుకొని యున్నందున యిందుకు ఏవరైనా ఆక్షేపణలున్నయెడల 30-11-1973 వ తేది పగలు 11 గంటలకు పై కోర్టువారియెదుట హాజరై తెలుపుకొన వచ్చును.

—పి. ప్రభాకరశాస్త్రి,
పిటిషనర్ల అడ్వొకేటు.

ఎరువుల కరువుకుతోడు పోలీసు పీడింపుకూడానా?

ఎరువులు దొరక్క రైతులు నానా అగచాట్లు పడుతున్నారు. వర్షాలు తక్కువ; వెనుకబిక్కి వేసిన లేత పైర్లకు విపరీతంగా తెగుళ్ళు. మందులు కొట్టి రసాయనిక ఎరువు వేస్తేనే పైర్లు తట్టుకుంటాయి. మందుల ధర మండిపోతున్నది; గత సంవత్సరం 50 కిలోల బస్తా 18-20 రూపాయలుండిన గమాక్సిన్ ఈ సంవత్సరం రూ 35లు! తక్కిన మందులుకూడా అంతే. ఇక ఎరువులసంగతి తెలిసిందే. మద్రాసు వగైరా చోట్లనుండి రైతులు ఎరువులు తెచ్చుకోడానికి జిల్లాఅధికార్లు అనుమతిస్తున్నారు. మద్రాసునుండి యూరియాతెస్తే బస్తా రూ 131 లకు గిట్టిందట; సి.ఎ.ఎన్. 100 కిలోల బస్తా రూ 150 లు కాలోలు అయిందట. అదెంతోమేలని రైతులు సంతోషిస్తున్నారు. నెల్లూరులో 150-160 రూపాయలు పెట్టినా యూరియా దొరకడం కష్టంగా వుందట.

పరిస్థితి ఇంత క్లిష్టంగా వుండి, ఏదో విధంగా ఎరువు లభ్యమై, రైతులలో అలజడి తగ్గితే బాగున్నురా భగవంతుడా అని కలెక్టరు వగైరా అధికార్లు భావిస్తుంటే; ఈ ఇబ్బందిని ఆసరాగా తీసుకొని పోలీసోళ్ళు రైతులను పీక్కుతింటున్నారు. ఎవరైనా దయదలచి ఒకబస్తా ఎరువుయిస్తే తెచ్చుకోవడం కష్టంగావుంది. కొట్టుకొని వస్తున్నా అంటుందని పోలీస్ కానిస్టేబిల్సు, ఎరువుబస్తా కనపడితే ఎక్కడుంటారో ఏమో ప్రత్యక్షమవుతున్నారు; బెదిరించి ఐదోపదో జేబిలో వేసుకొని గుట్టుగా పోతున్నారు. ఎరువులకొరతకు, పోలీస్ పీడన తోడయ్యేసరికి రైతు నలిగిపోతున్నాడు.

బుధవారం సాయంత్రం మూడు సి.ఎ.ఎన్. బస్తాలు తెప్పించాము; జమీన్‌రైతు ఆఫీసువద్ద రిక్షానుండి దించుతున్నారు; ఆ కునిలోనుండి మఫ్టీలోవుండిన ఒక కానిస్టేబిల్ మా మనిషిని పిలిచాడు; అతను పోలేదు, అవసరమైతే తనవద్దకు రమ్మని కానిస్టేబిల్‌కు చెప్పాడు; ఎవరికోసం, తనపని, కానిస్టేబిల్ వచ్చాడు; ఎవరివివి అని అడిగాడు; మా మనిషి మాట్లాడకుండా ఎదురుగావున్న 'జమీన్‌రైతు'బోర్డు చూపించాడు; బిల్లువుందా అని అడిగాడు కానిస్టేబిల్; మా మనిషి తలవూపాడు. తోకముడుచుకొని పోయాడు కానిస్టేబిల్! ఎరువు బస్తాలు వ్యవసాయ శాఖవారి గోడవున్లలో రక్షాకేత్రనవ్వటి నుండి వెంటాడి వుంటాడు; పెద్దరోడ్డులో నిలిపి వేలం పెడితే రద్దు అని, గొంతెత్తి ప్రయత్నించాడు! ఈ విధంగా ఎరువులు తీసుకపోయే ప్రతిరైతునూ వెంటాడి హింసపెడ్తున్నారు. పోలీస్‌శాఖలో అవినీతి ఎంత నిర్భయంగా, నిర్లక్ష్యంగా, సిగ్గుమాలినతనంగా వుందో చూడండి!

దీన్నిగూర్చి గతవారమే వ్రాశాము. ఎస్. పి. శ్రీ శ్రీకాంతరెడ్డిగారు ఈ బహిరంగదోపిడిని అరికట్టాలని విజ్ఞప్తిచేశాము. పెద్ద హెడ్డింగ్ యిచ్చి సంచలనాత్మకంగా ప్రకటించవలసిలేదు, ఈరోజుల్లో పాఠకుల దృష్టినే ఆకర్షించడంలేదు; ఇక అధికార్లు ఎట్లా చదువుతారు? పైగా దోపిడీకిగురయ్యే రైతు పోలీస్ అధికార్లదృష్టికి తెస్తేతప్ప వారు చర్యతీసుకోవడం సాధ్యంకాదు. అందువల్ల ఈ అవినీతి నిరోధానికి రైతులే పూనుకోవాలి. ఎరువుబస్తా వద్దకు వచ్చి బెదిరించబోతే పోలీస్ కానిస్టేబిల్ కానీ ఎవరైనాకానీ— వారిని అధికార్లకు పట్టించండి, దిల్లిగవ్వ ఇవ్వకండి. ఇతరరాష్ట్రాల నుండి తెచ్చుకోడానికి జిల్లా అధికార్లే అనుమతిస్తున్నపుడు, ఈ పక్కీర్లెవరు అడ్డుకోడానికి?

క్షణంచిత్తం, క్షణంపాయ!

ఎవరెన్ని దిక్కులైనా కాస్త స్థిరంగా వుంటాయేమోకాని, ఎరువుల పంపకంలో వ్యవసాయశాఖ వారి ఉత్తర్వులు మాత్రం క్షణం క్షణం మారిపోతున్నాయి! 'మహూరి'కి ఎరువు ఇవ్వమన్నారు; ఇస్తున్నారు; 20 తేది ఒద్దేరహో అన్నారట. అంటే ఇవ్వడం మానేయమన్నారన్నమాట. పర్మిట్లు పొందినవారు ఆఫీసులవద్దకు వచ్చి లబోదిబో మంటుండినారు. ఎంత మొత్తుకున్నా వుత్తరువు వుత్తరువే! నోటికి వచ్చినట్టు తిట్టుకుంటూ రైతులు ఇంటికి పోయారు. ఏమి అన్యాయమండీ ఇది? పర్మిట్లు ఇచ్చినంత వరకైనా ఎరువులు పంపకం చేయకూడదా? పర్మిట్లు ప్రయివేటు డీలర్ల పేరుకైనా మార్చి ఇప్పించకూడదా?

కొన్ని సమితుల్లో మహూరికి మొదటినుండి ఎరువే ఇవ్వలేదట!

దుర్వినియోగానికి లైసెన్సు!

గ్రామానికి ఇన్ని బస్తాలని ఇస్తే, దాన్ని మాటసాగిన గ్రామపెద్ద మ్రింగివేస్తుండాడని గతవారం వ్రాశాము. కొద్ది పరిమితిలో ఇచ్చేఎరువు పంపకం చేయకుండా అనార్థమని వ్రాశాము. మా అనుమానం నిజమే అయింది. ప్రతిగ్రామంనుండి ఇదే ఫిర్యాదు; ప్రతిగ్రామంలో ఇదేరచ్చ. అదికార్లు తాము తప్పించుకొని, వూళ్ళలో చిచ్చుపెట్టినట్లుంది; దుర్వినియోగానికి లైసెన్సు ఇచ్చినట్లుంది.

ఒక వుదాహరణ చూడండి: కోవూరు సమితిలోని గంగవరంకు యూరియా 5 కట్టలు; 28 : 28 కాంప్లెక్సు 5 కట్టలు సర్పంచ్‌ద్వారా ఇచ్చారట. వాటిని అయన పంపకం చేయకుండా అమ్ముకున్నాడని శ్రీ పెనుబల్లి లింగారెడ్డి ఆరోపిస్తున్నారు. అమ్ముకున్నాడనడం అక్కసుతో నో, అనుమానంతోనోచేసే ఆరోపణగా వుంటుంది. ఇతరులకివ్వకుండా తానే వుపయోగించుకొని వుండవచ్చు; లేక తనవారికి ఇచ్చుకొని వుండవచ్చు. ఎవరైతేమాత్రం ఏమి చేయగలరు? ఆవూళ్లో నెయ్యి ఎకరాల మాగాణి సాగైవుందట. పంచేట్టుంటే ఎకరాకు అర్ధకిలోవంతున పంచాలి. ఆవిధంగా పంచి ఏమిలాభం? ఎవరికి లాభం?

ఏమిటీ ఫిర్యాదులు?

అల్లూరు వ్యవసాయాధికారి, నార్త్ మోపూరు వి. ఓ. ఓ. ల మీద అనేక ఫిర్యాదులు.

ఈ వి. ఓ. ఓ. గారిని అప్పుడే అక్కడ, ఐ. ఆర్. 20 సీడుతో వార్తలు వ్యాపించింది, ఆ ఎరువులు అమ్ముకున్నాడని; ఈ తెరూలిస్తారు, వి.ఓ.ఓ. ఇచ్చిన ఎరువుల కార్డులపై అధికారి ఎవరైనా తనిఖీచేస్తే బండారం బయటపడుతుందని గాఢితుదైన ఒక 'పేద రైతు' వ్రాస్తున్నాడు.

అధిక దిగుబడి రకాల పేరుతో ఏ ఏ గ్రామంలో ఎన్నేసి ఎకరాలకు ఎరువులు ఇచ్చివున్నారో, వాటిని ఒకసారి పై అధికార్లు తనిఖీ చేయడం బాగుంటుంది.

మొలగొలుక్కు ఏది?

కోట సమితిలోని మొంగనూరునుండి శ్రీ టి. వెంకటకృష్ణారెడ్డి బి. ఏ. ఇలా వ్రాస్తున్నారు—

మొలగొలుక్కుకూడా ఎరువులు ఇవ్వవలసిందిగా కలెక్టరు చెప్పినట్లు జమీన్‌రైతులో చదివాంగాని, సదరు ఆర్డర్లు ఇంకా సమితులకు రాలేదట. అధిక దిగుబడి రకాలకుతప్ప ఎరువులు ఇవ్వం పొమ్మంటున్నారు. మా ప్రాంతంలో వర్షం లేదు. 11 తేది వరకు రెండు వదున్లే కురిసింది. వర్షం కురిస్తే మొలగొలుక్కు ఎరువులు అక్కరలేదు. మా దురదృష్టం వర్షం కూడాలేదు. తెగుళ్ళు ఎక్కువగా వున్నాయి. మందులధర చాల ఎక్కువగావుంది. ఎరువు లివ్వలేరు; విద్యుచ్ఛక్తి రేటు పెంచి రక్తం తీసేశారు; ట్రాక్టర్ మెంబు కు మాత్రం లెక్కలు తయారు చేస్తున్నారట. ప్రజాప్రభుత్వమైనావస్తే రైతుల ఈ కష్టాలు తీరగలవేమో చూడాలి.

—అని వెంకటకృష్ణారెడ్డి సంక్షిప్త ప్రకటన.

షా వాలెస్ పంపకం

షావాలెస్ వాళ్ళు ఇచ్చిన 40 బస్తాల యూరియాను 19 తేది కొండ బిట్రగుంటలో పంచాయతీరాజ్ సెక్రెటరీ శ్రీ పి. ఎల్. శివరాం, 100 మంది యాదవ, హరిజన, గిరిజన సన్నకారు రైతులకు — ఒక్కొకరికి 20 కిలోల వంతున — పంపకం చేశారు. వ్యవసాయశాఖ డిప్యూటీ డైరక్టరు శ్రీ చిన్నయ్య, దావలి సమితిరాజు శ్రీ యానాదిరెడ్డి, సర్పంచ్ శ్రీ కాశాపాటి గోపాలరెడ్డిగారలు షావాలెస్ ప్రతినిధి శ్రీ విశ్వేశ్వరరావు వితరణను కొనియాడారు. విశ్వేశ్వరరావు కూడా ప్రసంగించారు.

వెంకటగిరిలో పట్టుకున్నారు!

తాలూకాలోని చెరువులకు నీళ్ళు వచ్చి, పైరు పెట్టుకొనే అవకాశం కలిగిందికాని; పనాభురిత ఎరువులే కరువైపోయాయి. లోకాంద్వారా, సహకార సంఘంద్వారా కొంతమందికి ఎరువులందాయి; అత్యధిక సంఖ్యాకులకు ఆ ప్రాప్తం లేకపోయింది. బ్లాక్‌మార్కెట్‌లోమాత్రం పుష్కలంగా వున్నాయి. 16తేది ఎస్.ఐ. శ్రీ పురుషోత్తం ఒక ప్రయివేటు గోడవునుమీద దాడిచేసి 78 బస్తాలు పట్టుకొని, వ్యవసాయశాఖ వారికి అప్పగించారు. ఈ సందర్భంలో ఈశ్వరయ్య అనునతను అరెస్టు చేయబడినట్లు తెలుస్తున్నది. పట్టుకోగలిగితే దొంగనిల్వలు ఇంకా ఎంతో దొరుకుతాయి.

నిరపరాధివ్వరా?

తెల్లా రైతులకు వరి ఎంత ముఖ్యమో, మాకు మిర్చిపంట అంత ప్రాణాధారం. దావూరు సమితిలో అధికదిగుబడి రకాలకు, మొలగొలుక్కుకూడా కొద్దోగొప్పో ఎరువు లిస్తున్నారు కాని, మిర్చికి నయాపైసా లేదు పొమ్మంటున్నారు. ఇది అన్యాయం. మిర్చికి కూడా ఎరువు ఇప్పించవలసిందిగా కలెక్టరు గారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

—అని వ్రాస్తున్నారు వేపినాపి నుండి శ్రీ వి. రాజశేఖర రెడ్డి.

ఒక్క మిరపకేనా: కాయకూరలు, పొగాకు; అరటితోటలు; నిమ్మతెట్లు వగైరా ఉన్నాయి. ఇవన్నీకూడా అవసరమైనవి, ముఖ్యమైనవి. నిమ్మతెట్లు తాలూకాలకు జీవనాధారంగావుంది. వీటన్నిటికీ పరిమితంగానైనా ఎరువులు ఇవ్వడం అవసరం.

కనిగిరి చిత్రవధ— ఒంగోలు ఎరువుల అరెస్టులు

కనిగిరిలో 11 తేది మహమ్మద్ జిలానీ బాషా అనే యువకుడు ఘోరాతిఘోరంగా రాక్షసత్వాన్ని తలదన్నే కర్కశత్వం అనిపించేవిధంగా చిత్రవధ చెయ్యబడ్డాడు. కళ్ళలో, గొంతులో యాసిడ్ పోశారట; సూదులు గుచ్చారని, ఎముకలు విరగగొట్టారనికూడా అంటున్నారు. ఇంత దారుణంచేసి ఏమి ఎరగట్లు అతన్నొక రిక్షాలోపడేసి ఇంటికి పంపారట. ఇదెక్కడి దానవత్వమో, లేక రాతియుగపు మానవత్వమో అర్థంకావడంలేదు.

ఇంత ఘోరం చెయ్యాల్సిన అవసరమేమిటయ్యా అంటే, కనిగిరినుండి ఒక పట్టభద్రుడిలా వ్రాస్తున్నాడు—

కనిగిరిలో రేయింబవళ్ళు త్రిముఖ పారీయణం అనబడే మూడుముక్కలాట జోరుగా నిర్విఘ్నంగా సాగుతుందట. అందులో చేతిదమ్ముడు వదలగొట్టుకున్న ఒకానొక వంది తుడు జిలానీబాషాతో తనగోడు వెళ్ళబోసుకున్నాడట. జిలానీ ఆ మూడుముక్కల రాయుళ్ళనెదిరించి, అతడి డబ్బు ఇచ్చెయ్యమన్నాడట. అదిదాస్తా కొట్లాటదాక వెళ్ళింది. జిలానీ ఒక మంగలికత్తి ఎత్తుకొని దూకడం, మూడుముక్కల రాయుళ్ళలో ఒకరికి దెబ్బతగలడం; దానిమీద పోలీసు రిపోర్టు వగైరాలు. ఇవ్వడం జరిగాయట.

ఆ కక్ష తీర్చుకోడానికి 11 తేది జిలానీ బాషా మీద మూడు ముక్కల బృందం దాడిచేసి, చిత్రవధ చేశారని అనుకుంటున్నారు. ఫలానావారు చేశారని నోరెత్తి చెప్పడానికి కన్నెత్తి గుర్తుపట్టడానికీ లేకుండా చెయ్యాలని యాసిడ్ పోశారట. వాళ్ళెవరోగాని, ఇట్లాంటి చిత్రవధల్లో ఆరితేరిన మహాద్ధాపున్నారు.

జిలానీని కనిగిరి ఆస్పత్రికి తీసుకపోతే నెల్లూరుకు పొమ్మన్నారని, నెల్లూరు ఆస్పత్రిలో మరణ వాఙ్మూలంకూడా ఇవ్వలేనంత దారుణస్థితిలో మరణించాడని ఆ పట్టభద్రుడు వ్రాస్తున్నాడు. పాపం — ఆ జిలానీ పేదవాడట; అతనిమీద ఆధారపడ్డ పెద్ద కుటుంబం ఉందట. ఎవరికో సహాయం చెయ్యబోయి ప్రాణాలు పోగొట్టుకున్నాడు.

కనిగిరిలో దొంగతనాలు, కొట్లాటలు మితిమీరిపోతున్నట్లున్నాయి. పోలీసంటూ ఒకటుందా అనే అనుమానం కలుగుతాంది. జిలానీ చిత్రవధలో అరెస్టులింతవరకూ వట్టుబడలేదట. అదే చిత్రం!

ఎరువుల అరువులు— దాడులు, అరెస్టులు!

ఎక్కడచూచినా ఎరువుల అరువులే, ఆక్రందనలే; రచ్చగావుంది. ఒక్కవల్లనే రైతు వచ్చగా బ్రతికే అవకాశం పోయినట్టుంది. చిప్పడెరువు కరువై రైతు లబలబలాడుతుంటే, దొరికిందే ధాన్యం గల్లాపెట్టి గంగవెలాడించుకో అంటున్నారు వ్యాపారులు. ఆ కోవకుచెందిన మనులకు ఒంగోలులో 18 తేది తగిన శాస్తి జరిగింది.

కంట్రోలు ధరకంటే హెచ్చుగా అమ్ముతున్నందుకు దేసు వీరయ్య సన్స్ అనే బడా ఎరువుల అంగడిమీద 18 తేది అధికారులు దాడిచేశారు. ఆ అంగడి యజమానులు దేసురామయ్య, దేసువెంకటేశ్వర్లను అరెస్టుచేసి, నెల్లూరుజైలుకు నాగనంపారు. 1300 బస్తాల అమోనియం పాస్ఫేటు, 250 బస్తాల సూపర్‌పాస్ఫేటు, ఇంకా అదీ యిదీ కలిసి మొత్తం లక్ష రూపాయల ఎరువుల పొట్టనిండా నింపుకున్న వారి గోదానుకు సీలు వేశారుంటి, పర్మిట్ల మీద ఒక్కో రైతుకు ఒకటిరెండు బస్తాలు అమ్మిపెట్టారు. రైతులు క్యూలో ఎగబడ్డారు. బస్తా అమోనియం పాస్ఫేటుమీద 8 రూపాయలు అదనంగా అమ్మినట్లు ఆ వ్యాపారులు స్టేట్‌మెంట్ ఇచ్చారట.

ఈ సంఘటనతో అటు రైతులలోను ఇటు వ్యాపారులలోనూ కాస్త సంచలనం కలిగింది. జిల్లా కలెక్టరు శ్రీ టి.ఆర్. ప్రసాద్ ఎరువుల విషయంలో కరుగ్గా, దురుగ్గా వుండడంతో దొంగవ్యాపారులు బెంబేలెత్తున్నారు. రైతులు జిల్లా అగ్రికల్చర్ ఆఫీసును చుట్టుముట్టేస్తున్నారు. గోదాములు దాడిచేసి, ఎరువులు పంచుతున్నారనేటప్పటికి రైతులు పోయినప్రాణాలు లేచివచ్చినట్టు పరుగులెత్తుతున్నారు.

అల్లూరి సీతారామరాజు

కృష్ణతో ఎ౯. టి. ఆర్. పోటీపడకపోవచ్చు

'కాలంమారింది'కి ఫాన్స్ అవార్డు

జర్నలిస్టు వాశిరాజు ప్రకాశం నిర్మించిన 'కాలంమారింది' చారిత్రనోత్కర్షణ, జాతీయసమైక్యతను ప్రబోధించే ప్రయోజనాత్మక చిత్రంగా మద్రాసు ఫిలింఫాన్స్ అసోసియేషన్ వారు ఎన్నుకచేశారు.

ఫిలింఫాన్స్ అవార్డు ప్రదానసభ మ్యూజిక్ అకాడమీ హాల్లో జనీవల కన్నుల పండుగ్గా జరిగింది. జస్టిస్ రామప్రసాద్ సభకు అధ్యక్షత వహించారు. అన్నిభాషలనటీనటులు, దర్శక నిర్మాతలు వగైరాలతో సభామందిరం కళకళలాడింది. శివాజీగణేశన్ ప్రభృతులిచ్చారు. 'కాలంమారింది' తరువున నిర్మాత వాశిరాజు ప్రకాశం అవార్డు తీసుకున్నాడు.

'కాలంమారింది' శతదినోత్సవం అశోకా హోటల్లో జరిగినప్పుడు ఆ సభకు శివాజీ హాజరయ్యాడు. దాన్ని గుర్తుచేస్తూ శివాజీ పత్రికాముఖంగా అభినందించాడు.

మరొక విశేషం- 'కాలంమారింది' త్వరలో ఢిల్లీలో ప్రదర్శింపబడబోతోంది. కేంద్రప్రభుత్వ ఉన్నత వర్గాలకోసం ప్రత్యేకంగా ఆ ప్రదర్శన ఏర్పాటవుతుంది. ప్రధాని ఇందిరాగాంధీకూడా చిత్రాన్ని చూస్తుందట. హరిజన సమస్యపై నిర్మించిన చిత్రంగనుక కేంద్రనాయకుల దృష్టిని ఆకర్షిస్తున్నట్టుంది. గోఅహెడ్ ప్రకాశం!

మరోపోటీచిత్రం!

'అల్లూరి సీతారామరాజు' కథ ఫాకాన పడింది. డిసెంబరు 15వ తేదీ నుంచి జనవరి నెలాఖరువరకు కృష్ణ ఆ చిత్రం షూటింగ్ జరపాలని నిశ్చయించాడు.

ఈలోగా ఎన్.ఎ.టి. వారు 'విప్లవజ్యోతి అల్లూరి సీతారామరాజు' అనే పైటిల్ను చేబరులో రిజిస్టర్ చేశారు. కృష్ణ 'అల్లూరి సీతారామరాజు'ను రిజిస్టర్ చేశారు ఈ రెండూ ఒకనెలలో జరిగినవే!

కృష్ణ నటిస్తూ, నిర్మిస్తూ, కాస్ట్యూమ్స్ తీసుకోవటంకూడా ఏనాడో జరిగింది కాని ఇప్పుడు పోటీచిత్రం వస్తుందనగానే డిసెంబరు 15 నుంచి కాకుండా నవంబరు 15 నుంచే షూటింగ్ ప్రారంభించాడని, ఈ చిత్రం ముగిసేలోగా మరో చిత్రంలోనూ నటించరని భయపడి దినిమీ స్తూంది. ప్రస్తుతం కృష్ణ చాట్ డోర్ షూటింగ్కు వెళ్ళినందువల్ల ఆయనకు సమాచారం తెలియటంలేదు.

ఇంతకీ-ఎన్.ఏ.టి. వారు 'విప్లవజ్యోతి అల్లూరు సీతారామరాజు'ను ప్రారంభిస్తారో లేదో తెలియదు. ప్రస్తుతం ఆయన 'తాతమ్మకల' షూటింగ్ జరుగుతోంది. కృష్ణతోపోటీపడి, ఆయన'తాతమ్మకల'ను నిలిపి, ఈ సీతారామరాజును ప్రారంభిస్తారని నేను అనుకోను.

ఎందుకంటే-ఆయన ఒకసారి బహిరంగ ప్రకటన నిచ్చారు-అల్లూరి సీతారామరాజు చిత్రాన్ని యిప్పట్లో నిర్మించేది లేదని. తీసినా, అది ఆర్థిక విజయాన్ని సాధించదనే నమ్మకం తనకున్నదని,

—కొరవ 8-వ పేజీలో



'కాలం మారింది' చిత్రానికి మద్రాసు ఫిలింఫాన్స్ అసోసియేషన్ అవార్డును శివాజినుండి స్వీకరిస్తున్న నిర్మాత వాశిరాజు ప్రకాశం.

WANTED

Wanted one qualified manager or mine foreman with manager's permit under M. M. R 1961. To work at Pavanakumar Mica Mine Che. rangode, Nilgiris (Dt), Tamilnadu, Apply with full particulars, Salary required. To the Proprietor M/s Telangana Mica Mining Company, Gudur, Nellore (Dt) A. P.

—యాలం ప్రకటన—

ఆత్మకూరు డిll ముll కోర్టులో

ఇ పి. 53/72 ఎస్ సి 16/69

సరాబు సుబ్బాయుడు —పిటిషనర్లు.

నాగిరెడ్డి వెంకటరెడ్డి —కౌంటెస్టెంటులు

తే 8-12-1978 దిన పగలు 11 గం. మొదలు సా. 5 గంటల లోపున క్రింది షెడ్యూలు దాలా ఆస్తి పైకోర్టు వారి యొదుట బహిరంగముగా వేలం జరుప బడును.

—ఆస్తి వివరము—

నెల్లూరు డిll డిll యిలాక, ఉదయగిరి సబ్ డిll డిll లో చేరిన గంగుంటూరి అయ్యవారిపల్లి గ్రామంలో ప్రతివాదికి హక్కు అనుభవంగల్గిన స్థిరాస్తి:-

1) సర్వే నెం. 65/8 యు 2-82 ట్రు లేక 1-141 హె. తోటభూమికి హద్దులు:- [తూ] అనాధీనం, [ద] పారంబోకు, [ప] దారలి దినకోశయ్య, నాగిరెడ్డి నారాయణమ్మ, నాగిరెడ్డి వెంకటరెడ్డిగార్ల మాయింటి కల్లము, [ఉ] దినుమల తిరుమలయ్య, నాగిరెడ్డి నారాయణమ్మగార్ల తూము, అనాధీనం.

అమీనా క్రయము : రూ 1600-00.

2. సర్వే నెం. 64/10 యు 0-21 ట్రు లేక 0-085 హె. పూర్తివాక్కు తోటభూమి.

అమీనా క్రయము : రూ 200-00.

3) సర్వే నెం. 65/2 యు 1-10 ట్రు లేక 0-445 హె. సమిష్టిన సగభాగము.

అమీనా క్రయము : రూ 400-00.

4) సర్వే నెం. 73/3 యు 0-14 ట్రు లేక 0-056 హె. పూర్తివాక్కు తోటభూమి. యిందులోని బావిలో 1/8 భాగము.

అమీనా క్రయము : రూ 200-00.

5) సర్వే నెం. 72/2 యు 0-67 ట్రు లేక 0-271 హె. తోటభూమికి హద్దులు:- [తూ] పెద్దవాగు, [ద] నరసాపురం పుల్లయ్య తూమి, [ఉ] షేక్ హిద్దూ సాహెబ్ కుమారుడు పీరుసాహెబ్ తూది కొంతవరకు.

అమీనా క్రయము : రూ 650-00

—కోట శ్రీరాములు,
డి. హో. అధ్వర్యము.

కాకినాడ 2 వ అll సబు జడ్జి కోర్టులో

ఎ. ఎస్. 100/1971 ఐ. ఎ. 118/1978

శ్రీ ముమ్మాడి రామారావు

—పిటిషనరు అప్పిచేంటు

4 అడల సత్తిరాజుగారి భార్య సోమమ్మ సా॥ పెబుగుదురు. 5 శెట్టిశెట్టి శేషయ్య గారి భార్య వెంకటరత్నం సా॥ దిన బ్రహ్మదేవం —రెస్పాంటెంట్లు

చనిపోయిన రెస్పాంటెంటు గంగుమళ్ళ పిల్లన్న బిమ్మాలను వారసులుగా చేర్చు టకు అభ్యర్థించుచున్నయడల 20-11-1978 ని దగలు గం 10-30 లకు హాజరు అయి తెలుపుకొనని యడల పరోక్షమందు తీర్మానించబడును.

—శ్రీ వల్లా సీతారామయ్య
పిటిషనరు అధ్వర్యము.

జమీన్‌రైతు చందా

సంవత్సరం చందా	రు 16-00
6 మాసములకు	రు 9-00
విడిప్రతి	రు 0-30

ప్రశ్నోత్తరావళి

ఐ. సుబ్బారావు సూళ్ళూరుపేట

హేమాంబరధరరావు 'అప్పుపట్ట బాలకుడు' తర్వాత జమున, కృష్ణంరాజులతో పిక్చర్లు తీస్తాడన్న 'అనుమానం – పెనుభూతం' ఏమైంది?

★ పేరుమారి వుంటుంది. తర్వాత 'బంతదంపతులు' ఆ ఇద్దరితోనే తీశాడు. ఇప్పుడు 'ఇంటిదొంగలు' విడుదలైంది.

ఎస్. భాస్కరరావు నెల్లూరు

'అందాలరాముడు'లో నటించిన లతకు తెలుగువచ్చా?

★ స్వచ్ఛంగా రాదు-తెలుగుపిల్ల అయినా కూడా!

ప్రశ్నలను....

పాఠకులు ప్రశ్నలను ఈక్రింది అడ్రసుకు పంపాలి

కొలను బ్రహ్మానందరావు

7-నాగేశ్వరరావు రోడ్డు.
టి. నగర్ మద్రాసు-17.

బి. రమణయ్య రేకూటి (ఎం.పి.)

హిందీలో రాజేష్‌ఖన్నా, తెలుగులో రామారావు పిచాండు తగ్గిపోవడానికి కారణం?

★ ఇంకా పూర్తిగా తగ్గలేదు.

ఆర్. జి. రావు నెల్లూరు

రెండుసార్లు ఈర్ష్యకి అయిన కారణం నటించిన 'బాశా' చెబుతినడానికి కారణం ఆమేనా, దర్శకుడా?

★ కారణ బాధ్యత ఏమీలేదు. కథ, కథనం బాగాలేదు.

ఆర్. ప్రసాద్ రాయ్‌బాగ్ (మైసూరు)

హీరో కృష్ణకు మొదటిభార్య, ఇద్దరు పిల్లలూ వున్నారని మా స్నేహితుడం టాడు; నేనులేరంటాను?

★ మీ స్నేహితుడిమాటే రైట్.

బి. గోపాల్ వెంకటగిరి

'ధనమా? దైవమా?' నిర్మాత కు లాభమా, నష్టమా?

★ రెండూ లేదు; అసలు వచ్చి వుంటుంది.

ఐ. దయాకరరెడ్డి బుచ్చి

కాకేంద్రప్రసాద్ తన అస్తి మూడు లక్షలు అన్నాడు; నాగేశ్వరరావు దాన్ని నమర్థించాడు. మరి లక్షలకు లక్షలు పెట్టి చిత్రాలెట్లా నిర్మిస్తున్నాడు?

★ డిస్ట్రిబ్యూటర్లిచ్చే డబ్బుతోను, ఇతర ఫైనాన్షియర్స్ సహకారంతోనూ అని అనుకోవాలి.

ఎస్. ప్రభాకర్ నెల్లూరు

నిర్మాత వాశిరాజు ప్రకాశం తన చిత్రాలన్నిట్లోనూ హీరో లోభత్వాన్ని చెప్పినుని, ఇప్పుడు తీసే చిత్రంలో కృష్ణంరాజును పెట్టుకున్నాడు. పాత్రకు తగిన నటుణ్ణి నిర్ణయించే పక్షంలో నా హీరో ఫలానా వాడే అని ఎందుకు చెప్పాలి?

★ అయినకు లోభత్వంతోనే తియాలని ఉంది. కాని కాలిషీట్స్ అడ్జెస్టు కాలేదు. అయినిచ్చేదాకా ఆగాలంటే కష్టం, నష్టం.

కె. గోపాలయ్య నెల్లూరు

నాగేశ్వరరావు, రామారావు కలసి నటించిన ఆఖరు చిత్రం 'గుండమ్మకథ' అని ఎవరన్నారు మీరు. కాని 'కృష్ణార్జున యుద్ధం' కదా?

★ కావచ్చు.

జి. ఎస్. హరి గూడూరు

తెలుగు 'శారద'కు పరభాషా చిత్రం ఏదైనా ఆధారమా?

★ కన్నడ చిత్రం ఆధారం. అనా కన్నడంలో ఆ చిత్రం బాగాపోలేదు.

బి. మురళిమోహన్ నెల్లూరు

'చిందులు వేయకురా' అని నాగేశ్వరరావు 'భక్తతుకారాం'లో ప్రబోధిస్తాడు. మరి చిందులు వేస్తున్నది ఆయనేకదా?

★ ఆయన ఇతర్లకు చెప్తున్నారు. అయినా ఇక చిత్రాల్లో చిందులు వేయనని అన్నారాయన.

పి. వెంకటాద్రినాయుడు వాకాడు

'దేవుడుచేసిన మనుషులు'లో రామారావు బ్యాండుగ్రూపులో పచ్చేపప్పుడు స్టేట్ బ్యాంకు దొంగతనం చేస్తాడు. ఆ స్టేట్ బ్యాంకులో పాటపాడ్తాడు. తిరిగి బ్యాండు గ్రూపుతో ఎలా కలుసుకుంటాడు?

★ ఆ కథకు లాజిక్ వర్తించదు. శాస్త్ర పరిజ్ఞానం తీస్తే ఆ చిత్రానికి డబ్బులే రాకూడదు.

వి. ప్రసాదు నాయుడుపేట

'డాక్టరు బాబు'కు తమిళ చిత్రం ఆధారమా?

★ హిందీచిత్రం 'హిమాలయనికి గోద్మే' ఆధారం.

ప్రకాష్ సూళ్ళూరుపేట

'గీత'లో విలారాజి చివరివరకూ నటించిందా?

★ నటించింది.

జి. ఆర్. జెట్టి గూడూరు

'మాయదారి మల్లిగాడు' చిత్రనమీక్షలో గిద్దలూరు గోపాలరావు- కామదాహం తీర్చుకోడానికి మల్లిగాడి పాకకు వచ్చిన వెల్లెల్ని మనసులు దండించకుండా, మల్లిగాణ్ణి కొట్టించడం దర్శకత్వలోపం అన్నారే. కాని ఆ సన్నివేశం మనసులు క్రౌర్యాన్ని చూపడానికి పెట్టబడింది. అది లోపమెలా అవుతుంది?

★ మీ వాదనతో నేను ఏకీభవిస్తాను

"మేమూ మనుషులమే" సమీక్ష 8-వ పేజీలో చదవండి

జి. వెంచలయ్య పామూరు

దసరాబుల్లోడు, ప్రేమనగర్ వంటి చిత్రాల్లో నటించి మంచిపేరు తెచ్చుకున్న నాగేశ్వరరావు పల్లెటూరిబావ, అందాల రాముడువంటి చిత్రచిత్రాల్లో నటించడాని కంబుకు అంగీకరించారు?

★ అన్నీ దసరాబుల్లోడు, ప్రేమనగర్‌లు కాలేవుకదా!

ఎం. బాలకృష్ణయ్య బుచ్చి

విజయనిర్మల, కృష్ణ వ్యాఖ్యాతర్లు కారంటారు మా స్నేహితులు?

★ కారనేందుకు మీ స్నేహితులకు హక్కులేదు.

ఐ. సుబ్బారావు సూళ్ళూరుపేట

'దేవోద్ధారకులు' పైటిల్స్‌లో క్రాను చూపడంలో అంతరార్థం?

★ వ్యాయసూత్రాన్ని చిత్రకళ సూచిస్తుందని ముందుగా చెప్పడమన్నమాట.

ఎస్. కె. మస్తాన్ కలిచేడు

నేను సినిమాల్లో చేరాలి. కెమెండ్ చేస్తారా?

★ చూడందే చెప్పలేను.

పి. మస్తానరావు పామూరు

నేనొక సినిమాకథ వ్రాశాను. దాన్ని నిర్మాతలకు తెలియజేయాలి. ఎలా?

★ ఏ నిర్మాతైనా పంపండి.

షేక్ బషీర్ అహమ్మద్, ఆత్మకూరు.

'వసివాడినవగ'లో నటించిన ఎస్. వి. రామదాసు ఎస్. వి. రంగారావు బంధువా?

★ కాదు.

కావాలి

ఒక ఇంగ్లీషుతెలిసిన గుమాస్తా, ఇంకొక చదువుకున్న చురుకైన ఆఫీసుబాయ్ కావాలి. నెల్లూరు వారికి ప్రాధాన్యత ఇవ్వబడును. అర్జీలు క్రిందివారికి పంపవలెను.

Advt. Box No 202
The Zamin Ryot,
Nellore.

ప్రకటన

నెల్లూరు పెన్నానదిలో యిసుక తీసు కొనిపోవు హక్కు తే 30-11-1973 దీ ఉదయం 11 గంటలకు నెల్లూరు జిల్లా కలెక్టరువారి ఆఫీసులో బహిరంగముగా వేలము వేయబడును. దేబము షరత్తులు కలెక్టరువారి ఆఫీసులో తెలిసికొనవచ్చును.

—జిల్లా కలక్టరు.

మోటారు, పంపు అమ్మబడును

10 H. P. G. E. C. మోటారు-4 అంగుళాల పంపు అమ్మబడును. రెండూ మంచిస్థితిలో వున్నవి.

వివరాలకు
శ్రీరామమూర్తి,
జమీన్‌రైతు - నెల్లూరు.

కాకినాడ 1 వ సబు కోర్టులో
ఎస్. సి. 373/70 ఇ. పి. 403/72
సీతాభవరాజు —డి. హో.
అపాల అప్పలస్వామి వగైరా —జె. డి. లు.

షెడ్యూలు: తూర్పుగోదావరిజిల్లా కాకినాడ తాలూకా కాకినాడ సబుకోర్టులో జేష్ఠ కాకినాడ సూర్యారావుపేట శివారు రేవర్లపేట 6 వ వార్డు అసెస్మెంటు నెం. 3100 కు గల ఖాళీస్థలం అందలి బంగాళా పెంకుటిల్లుకు హద్దులు: [తూ] నత్తిగురవులు తాటిఆకుల యిల్లు. [ద] తిటాని రామస్వామి తాటి ఆకులయిల్లు. [ప] మున్సిపల్ ఖాళీస్థలం. [ఉ] బుడుమూరి అక్కమ్మ తాటిఆకుల యిల్లు నడుమ హద్దులు మధ్య ఖాళీస్థలం అందలి బంగాళా పెంకుటుయిల్లు అందలి నానాఫల వృక్షములు వసారాలు మార్గములు యీజిమెంటు హక్కులు వగైరా-లో సహా కాకినాడ 1 వ అదనపు సబ్‌కోర్టు తే 6-12-1973 దీ పగలు 10 గంటల లవాయిదు వాది వ్యాల్యూ: రూ. 500 లు. అమీనా కిమ్మత్తు రు. 1500 లు పెట్టి వేలం వాడబడును. వేలముపాడు పాడుకొనవచ్చు. కావలసిన సమాచారమునకు డి. హో. అడ్వకేటుగారి వద్ద దొరకును.

—దావలిరెడ్డి దీక్షితులు వాదిఅడ్వకేటు.

నెల్లూరు సబార్డినేటు జడ్జి కోర్టులో
ఇ. పి. 112/68 ఎస్. సి. ఎస్. 330/67
గడివర్తి చినరంగయ్యనాయుడు —వాది.
పఠాన్ మహబూబ్‌ఖాన్ వగైరా —ప్రతివాదులు

ఈ క్రింది షెడ్యూలు దాఖలా ఆస్తి కోర్టువద్ద తే 31-12-73 దిన బహిరంగముగా వేలము వేయుబడునని యీవన్నం దిక తెలుపబడమైనది వివరములు డి. హో. అడ్వకేటుగారి ఆఫీసులో తెల్సుకోవచ్చును.

నెల్లూరు రి. డి. యిలాకా ఆత్మకూరు సబ్ డివిజనులో చేరిన ఆత్మకూరు తాలూకా కరటంపాడు గ్రామంలో 4-వ ప్రతివాదికి 7/36 భాగం హక్కు అనుభవంగల స్థిరాస్తి వివరం:—[తూ-ద] దిబ్బ, [ఉ] హైదరు బంతుమియ్యా యిల్లు, [ప] చినమస్తాణ సాహెబుయిల్లు. ఈ హద్దులలోని 11 అంకణములలో కట్టబడియుండు 3 అంకణముల పూరియిండ్లు రెండున్ను, యిందులో 4-వ ప్రతివాది అనగా పఠాన్ ఇబ్రహింఖానుకు సంక్రమించిన హక్కు అనుభవం గల 7/36 వ భాగం అనగా 8 అంకణములు లేక 13-378 చ. మీటర్లు. షుమారు క్రయం: రూ 80/-
అమీనా క్రయం: రూ 100/-

—పి. వి. రమణారెడ్డి. వాది అడ్వకేటు.

పేరులో కరకే; చిత్రంలో చురుకుదనంలేదు!

మేమూ మనుషులమే

— గిద్దలూరు గోపాలరావు —

రెండు దశాబ్దాల పూర్వరోజులతో పోల్చి చూస్తే యీనాడు సామాన్య మానవజీవిత విధానంలో, ఆలోచనా సరళిలో ఎంతో మార్పు కనిపిస్తుంది. ముఖ్యంగా వెనుకబడిన జాతుల్లో యీ మానసిక విప్లవం మరీ ప్రస్ఫుటంగా కనిపిస్తుంది. అడుగున బడ్డ కులాలవారు పెద్ద కులాలవారితో పోటీ పడుతున్నారు. వారిలో పురోగమనాభిలాష, ఉన్నత శిఖరాలను అధిరోహించాలనే ఆకాంక్ష, ఆవేశం, అర్థికంగా తమకొక గుర్తింపురావాలనే తపన, ఆరాటం అధికంగా కనుపిస్తున్నాయి. విద్యనేర్చి పెద్ద కులాలవారితో సమంగా ఎదగాలని, తమ జీవిత పరిధిని పెంచుకోవాలని ఆదర్శవంతంగా జీవించాలని అనుకుంటున్నారు. మేమూ మనుషులమేనని నిరూపించుకో యత్నిస్తున్నారు.

నేడు జరుగుతున్న యీ ప్రయత్నాలకు శ్రీ కల్పనాలయావారు "మేమూ మనుష

చిత్ర సమీక్ష

లమే"—అన్న చిత్రరూపాన్ని సంపూర్ణంగా కాకపోయినా చూడాయగా అపాదించారు.

వెనుకబడ్డజాతులు మనదేశంలో ఎన్నో వున్నాయి. శ్రీ కల్పనాలయ వారు యీ చిత్రంలో పూసలు అమ్ముకునే బండ వాళ్ళను తీసుకొని "మేమూమనుషులమే" నని వారిచేత అరిపించారు.

ఒక అడవిలో ఒక పూసలళ్ళ గూడెం. ఆ గూడానికి కోటాయ్ నాయకుడు (కృష్ణంరాజు). కుప్పి (జమున) కోటాయ్ భార్య, రాజా (చంద్రమోహన్) వారి కొడుకు. కొడుకును చదివించాలంటుంది కుప్పి. కోటాయ్ వద్దంటాడు. గూడెంకట్టుబాటును తప్పి అర్థరాత్రికి గూడానికిచేరిన కుప్పిని కోటాయ్ వెలివెయ్యక తప్పలేదు. కుప్పి తననిడ్డతో బస్తీచేరుతుంది. పాముకాటుతో మరణోన్ముఖుడవున్న దయానిధి(జగ్గయ్య) కుమారుని తనవద్దవున్న మూలికతో బ్రతికిస్తుంది కుప్పి. తన కొడుకును చదివించమని ప్రాధేయపడుతుంది. దయానిధి, కుప్పికుమారుని తనయింట వుంచుకొని తననిడ్డతోగూడా చదివిస్తాడు. రాజా అందరికన్నా వుత్తమవిద్యార్థి అవుతాడు. యం. యల్. ఏ. కూతుర్ని ప్రేమిస్తాడు, చివరన యం. యల్. ఏ. అవుతాడు. ఇదీ క్లుప్తంగా కథ.

పూసలజాతిని యితివృత్తంగా తీసుకొని తెలుగులో చిత్రం తియ్యటం యిదే ప్రథమమనుకుంటాను. అందుకు నిర్మాత వాసంతిని అభినందించాలి. కాని పూసలవాళ్ళ జీవితసమస్యలు వాటి పరిష్కారమార్గాలు యీ విషయాలపై లోతుకు దిగకుండా తనచిత్రం ప్రేక్షకుల ఆదరణకు ఎలా తయారుచెయ్యాలి అన్న దృష్టితో చిత్రాన్ని అవకతవకగా నడిపించినందుకు వాసంతిని విమర్శించక తప్పదు.

కుప్పికొడుకును ఒక దయానిధి చదివించినంత మాత్రాన ఆ జాతి సమస్య తీరుతుందా? ఆ జాతి పురోభివృద్ధికి ఒక రహదారి చూపాలి. అది వ్యగ్యమైందిచిత్రంలో.

అడవిలో పూసలవాళ్ళ గూడెంవున్న స్థలాన్ని ఒక ధనికుడు నాది అంటాడు. వారిని అక్కడనుండి లేపేందుకు వారి గుడిశెలను తగులబెట్టిస్తాడు. తగులబెట్టినప్పుడు పూసలవాళ్ళను చప్పుడద్దమ్మలను చేశాడు దర్శకుడు. మేమూ మనుషులమే. మారా యీ భూమిపై హక్కున్నదనే భావాన్ని వారిలో రెచ్చగొట్టలేకపోయాడు దర్శకుడు. వెనుకబడ్డ ఆ జాతిచేత ముందడుగు వెయ్యించలేకపోయాడు. ముందుకుపోతున్న జాతివెనకాలవారు నడిచే

ట్టుచేసి యింకా వెనుకబడేట్టు చేశాడు ఆ జాతిని. అందువల్ల ఆ సన్నివేశం చప్పగా తయారైంది.

పూసలవారి గూడెం, వారి సంసారాలు, సరదాలు, సంబరాలు, వారి కట్టుబాట్లు చూపినంతవరకు చిత్రంలో ఒక కొత్తదనం కనిపిస్తుంది. అంతవరకు చిత్రాన్ని ఆసక్తిగా చూస్తాం. ఆతర్వాత బస్తీకెక్కుతుంది కథ. అక్కడనుంచి ప్రారంభమవుతాయి నాసిరకం ప్రేమలు, పార్కులో డ్యూయట్లు కొట్లాటలు, ఆడపిల్లలను వేటాడడాలు, ఎక్సట్రా యింకా ఎన్నో అఘోరింపులు. ఈ అన్నికంపుల ఆవరింపుతో మామూలు చెత్త తెలుగుసినిమా అయికూర్చుంది ఈచిత్రం.

వేసవి సెలవల్లో రాజా తనతోటి కాలేజీ విద్యార్థులతో పక్కపల్లెలకుపోయి ప్రజాసేవ చేస్తుంటాడు. ఆ సేవ పూసలవారి గుడారాలకువెళ్ళి చేస్తే బాగుండేది. ఒకరోజు ఒకపల్లెకు పోతారు ప్రజాసేవ నిమిత్తం. సాయంకాలం బస్తీకి తిరిగిపోవాలనుకుంటే ఏరు పొంగటంతో పోలేకపోతారు. ఆ రాత్రికి ఆపల్లెలోనేపడుకుంటారు. రాజాపై అసూయతో కొందరు రౌడీలు బస్తీనుంచి వచ్చి రాజా బృందాన్ని ముష్టియుద్ధంలోకి దించుతారు. ఏరుపొంగివుంటే ఆ రౌడీలు బస్తీనుంచి ఆ రాత్రి ఆ పల్లెకు యెలా వచ్చారో! ప్రేక్షకులను ఆకర్షించేందుకు ఆ రాత్రి అక్కడ ముష్టియుద్ధం పెట్టాలికాబట్టి అసహజత్వాన్ని చూపేందుకుగూడా వెనుదియ్యలేదు దర్శకుడు బాపయ్య.

జమున, జగ్గయ్య, కృష్ణంరాజు, చంద్రమోహన్, ప్రమీల, త్యాగరాజు వారి పాత్రలను వెలితిలేకుండా పోషించారు. సత్యనారాయణ, అల్లు రామలింగయ్య కాంబినేషన్ బాగుంది. చిన్నవయసులో రాజుగా నటించిన బాలనటుడు మిగతా నటులందరికంటె ఎక్కువగా ప్రేక్షకులను ఆకర్షిస్తాడు.

పినిశెట్టి మాటలు కొన్నిచోట్ల బాగున్నాయి. ఆత్రేయ పాటలు భావంలో మెరుగ్గావున్నాయి. విశ్వనాథం సంగీతం షుమారుగావుంది.

పేరుగొప్ప వూరుదిబ్బ, "మేమూ మనుషులమే"— పేరు చాలా కరుకుగావుంది. కాని చిత్రంలో ఆ చురుకుదనంలేదు. అమ్మా వాసంతి! మేమూమనుషులమేకదా మీరు మరీ యిలాంటి చిత్రాలు నిర్మించి మానెత్తిన రుద్దితే చూడటం ఎలాచెప్పండి?

చిత్రజగత్

(7 వ పేజీ కొరవ)

కాబట్టి డబ్బు బాగా మిగిలిపోయి ఏం చేయలో తోచని స్థితిలోనే ఆ చిత్రాన్ని నిర్మించాలని ఎన్. టి. ఆర్. ఒక పత్రిక కిచ్చిన ఇంటర్వ్యూలో చెప్పారు. ఇది జరిగి చాలాకాలమైంది అనుకోండి. అయినా ఆయన అభిప్రాయాలను మార్చుకుంటారనుకోను!

అది దృష్టిలో పెట్టుకునే ఎన్.టి.ఆర్. ఆ చిత్రాన్ని తీయరని నా భావం. నిజంగా తీయాలనుకుంటే, ఆయన దగ్గర స్క్రిప్టు ఏనాడో సిద్ధంగా ఉంది. వనరులు ఉన్నాయి. అయినా ఎందుకు తీయలేదో అర్థం అవుతుంది.

ఇంతకీ-ప్రస్తుతం కృష్ణ బాక్సాఫీసు బాగుంది కాబట్టి పట్టిందల్లా బంగారంగా మారవచ్చు.

ప్రొద్దుతిరుగుడు

[4వ పేజీకొరవ]

రెండు వర్యాయములు కలుపు తీయుట మంచిది. ఆటుతర్వాత ఈ మొక్కలు అతిక్రమముగా పెరుగుటచే మొక్కలమధ్య కలుపు పెరిగే అవకాశముండదు. మొక్కలు 6 అకులు వేసిన పట్టుములో—అనగా 6 నుండి 9 సెం. మీ. ఎత్తులో వుండునప్పుడు ఒత్తుగాను, పీలగానువుండే మొక్కలను తొలిగించివేయాలి. ఒకేవిధముగాను, మంచిబలిష్టముగా పెరిగే మొక్కలనుమాత్రమే వుంచుటవలన పెద్ద పువ్వులు వేస్తాయి. మొక్కలు 25 నుండి 30 సెం. మీ. ఎత్తులో వున్నప్పుడు ప్రక్కల మట్టిని ఎగదోసినట్లయితే మొక్కలు వాలిపోకుండా వుంటాయి. ఈ విధముగా చేయునప్పుడు మొక్కలవేళ్లకు ఏవిధముగాను దెబ్బతగులకుండా మట్టిన్నితవ్వాలి. వేళ్ళకు ఏమాత్రము దెబ్బతగిలినా చెట్లు పాడయిపోతాయి.

తడులు

ప్రొద్దుతిరుగుడు వేళ్ళ లోతుగా ప్రసరించుతాయి. అందుచేత అంతగా తేమ లేకపోయినా ఈ పంట తట్టుకొనగలదు. ఐనా నీటిని సరఫరాచేయుటవలన మంచి ఫలితాలుంటాయి. విత్తనములు చల్లుటకుముందు నేల బాగా తడియున్నట్లు నీరుపెట్టినట్లయితే అటుతరువాత 7 నుండి 9 సెం. మీ. వర్షము మాత్రమే కురిసినా పంట తయారయ్యే వరకుకూడా ఇబ్బందివుండదు. అనగా, ఎంతటి వర్షాభావమునకైనా ఇది తట్టుకొనగలదన్నమాట.

కోతకాలం

విత్తనములను చల్లిన 45 నుండి 60 రోజులమధ్య పువ్వులు వేయనారంభించి, 15 రోజులవరకూ ఆవిధముగా పువ్వులు వేస్తూనేవుంటాయి. పువ్వు కుంభాకారములోవున్నప్పుడు గింజలు పువ్వునిండా వుంటాయి. అదే కటకాకారములో వున్నప్పుడు అంతగా గింజలుండవు.

వేసవిలో 100 నుండి 110 రోజులలోను, ఖరీఫ్ ఋతువులో 100 నుండి 120 రోజులలోను, రబీ ఋతువులో 120 నుండి 130 రోజులలోను పంట కోతకు వస్తుంది. పువ్వు మధ్యభాగము వసువుతో కూడిన గోధుమరంగులోనికి మారినప్పుడు పంట తయారయినదన్నమాట. ఆ సమయములో పువ్వులనుకోసి, కొద్దిరోజులపాటు ఎండలోయెండబెట్టి, గింజలనువేరుచేస్తారు. నూనెనుతియుటకై ఈగింజలనునిలువచేయుటకుముందు యెండలో బాగా యెండబెట్టి మరీ నిలువచేయాలి. హెక్టారుకు 25 క్వింటాలునుండి 36 క్వింటాలుల వరకు నీటిపారుదలతో పండించవచ్చును. వర్షాధారముతో పండేపంట హెక్టారుకు10 నుండి 12 క్వింటాలులు వుంటుంది.

తెగుళ్ళు - నివారణ

ప్రొద్దుతిరుగుడుకు అనేకరకముల చీడలు, తెగుళ్ళువచ్చే ప్రమాదము వుంటుంది. వీటిలో మొవ్వు లిమ్మెటద్వారా విపరీతమైన నష్టము కలుగుతుంది. దీనిని పారాథీయాన్‌ద్వారా అరికట్టవచ్చును.

చిలుకలు, పిచికలద్వారా పువ్వులకు గింజలకు ఎంతో నష్టము కలుగుతుంది. దీనిని పారాథియాన్ ద్వారా అరికట్టవచ్చును.

చిలుకలు, పిచికలద్వారా పువ్వులకు గింజలకు ఎంతో నష్టము కలుగుతుంది. వీటి విషయములో జాగ్రత్తవహించి వాటిని తోలే ఏర్పాటును చేయాలి. బొగ్గుకుళ్లు తెగులుద్వారా మొక్కలు వాడిపోయి, వాలిపోతాయి. సరియైన సమయములో విత్తనములను చల్లుటద్వారా ఈ తెగులును అరికట్టవచ్చును.

ఆంధ్రప్రదేశ్‌లో వర్షాభావమునకు గురి అయ్యే ప్రాంతములలో రైతులు ప్రొద్దుతిరుగుడు పంటను లాభదాయకముగా పండించవచ్చును.

మారీచీ పరిణయం

(4వ పేజీ కొరవ)

శాసన ప్రమాణముతో వివరింపబడినది. తెనాలి రామలింగ కవి మాత్రమే రాయల సమకాలికుడని శాసన ప్రమాణమును చూపినాను.

ప్రస్తుతము ముద్రితమైన కావ్యమున రచనారీతి ప్రాచీనాను కరింపబడి యున్నదేగాని ప్రాచీనముగాదు. ఇందు ప్రయుక్తమైన పదజాలము, మొదటి పద్యములోనే వున్న— అవతారికలో పెంకు, గుజరు మొదలైన పదములు కళింగదేశస్థ విశాఖపట్టణ మాండలికాలు. అట్టి మాండలికాలు ప్రయోగింపబడిన ఈ కావ్యము విశాఖపట్టణ మండలవాసిచే రచితమగుట స్పష్టము. కవి ప్రయుక్త పదజాలము కవిని పట్టియిచ్చును.

ఇందలి చారిత్రకవిషయములు— తుళువవంశము సాళువ వంశాంతర్గతమన్నది 1908 లో ప్రకటితమైన కొమర్రాజు వెంకటలక్ష్మణరావుగారి మహమ్మదీయ మహాయుగమునుండి గ్రహింపబడినది. కృష్ణరాయల జననము 17-1-1471 భారతి 1926 (సెప్టెంబరు) కొటికెలపూడి యజ్ఞేశ్వరశర్మగారి వ్యాసమునుండి గ్రహింపబడినది.

ఈ గ్రంథము తొలుత ప్రకటించిన సెట్టి లక్ష్మీనరసింహముగారు వాడపల్లి కులజులు; విశాఖపట్టణమున మిస్సెస్ ఎ. వి. ఎన్. కాలేజీలో చరిత్రోపన్యాసకులు. బి. ఏ., ఎల్. టి. ఆయన గొప్ప కవి, వ్యాఖ్యాకర్త, నాటకకర్త. నేను విద్యార్థిదశయంతయువిశాఖపట్టణముననేగడపినవాడనగుటచే చిన్నప్పటినుండియు నెఱుగుదును. నేను చారిత్రక విద్యార్థిని అగుటచే, చిన్నప్పటినుండి కవిత్వము చెప్పుచుండుటచేతను నన్నెంతో ప్రేమతో ఆయన చూచేవాడు. ఆయనకు చరిత్ర, తెలుగు సాహిత్యము రెండునూ అత్యంతాభిమాన పాత్రములు. అప్పటికి దేశవ్యాప్తమైన కొమర్రాజువారి గ్రంథాలు, భారతి పత్రికవారికి కరతలామలకములు.

అన్నింటికన్న ఈ గ్రంథము సెట్టి లక్ష్మీనరసింహముగారి రచనయేయని చెప్పుటకు బలవత్తరమైన మరియొక ప్రమాణము చూపుచున్నాను. లక్ష్మీనరసింహముగారు 1904 లో రసికాభిలాషము అను నొక శృంగార బంధకావ్యము వ్రాసి, అది శ్రీనాథ కృతమని ప్రకటించినారు. కాని అది శ్రీనాథకృతమని లోకమునకు నమ్మకము గలిగించుటకు, సింహాచలక్షేత్రమున నొక వైష్ణవుని యింట ప్రతి లభ్యమైనదని పీఠికలో వ్రాసినారు. దానిని 'కల్పలత' లో ఆచంట సాంఖ్యాయనశర్మగారు విమర్శించినారు. వారికది శ్రీనాథకృతమా అను అనుమానముకలిగి, సింహాచలము తమ సోదరునిపంపి, వాకబు చేయించినారు. కాని ఏ వైష్ణవ గృహస్థుడును తనవద్ద రసికాభిలాషము వ్రాతప్రతి యున్నట్లు, సెట్టివారికిచ్చినట్లును చెప్పలేదు. దానితో రసికాభిలాష కర్తృత్వము శ్రీనాథునిది గాక, సెట్టి లక్ష్మీనరసింహ కృతమని బయలుపడిపోయినది.

ఇట్టి అనుభవమున్నవారు గావుననే లక్ష్మీనరసింహంగారు మారీచి పరిణయము కానేవ్రాసి మోహనాంగి పేర ప్రకటించియు, వ్రాతప్రతి యెవ్వరియున్నదీ వ్రాయలేదు. వ్రాసినచో పూర్వమువలె గవేషణ చేయుదురని వారికి తెలియును. గ్రంథమహాశాస్త్రమునకు కథ కల్పితము. 'సమదర్శిని'లో ప్రకటితమైన మోహనాంగి మారీచిపరిణయము క్రీ. శ. 1929-30 లో సెట్టి లక్ష్మీనరసింహము రచించిన కృతి.

నిక్సన్-అమెరికా పత్రికలు

[3వ పేజీకొరవ]

critical to the country, that we publish this first editorial in TIME's 50-year history" అన్నది. 'టైమ్' సంస్థకు చెందిన 'లైఫ్' పత్రిక (ఇటీవలనే ఆగిపోయింది) 1960, 68, 72 లో నిక్సన్ అభ్యర్థిత్వాన్ని భుజాన వేసుకొని విసరీతంగా బలపరుస్తూ సంపాదకీయాలు రాసింది. అటువంటి సంస్థ ఇప్పుడు నిక్సన్ దిగిపోవడమే సమంజసమనే అభిప్రాయాన్ని కొచ్చిందంటే ఇక అమాయకులైన అమెరికా ప్రజలకెంత ఏవేగింపు విచ్చిందో ఊహించుకోవచ్చు.

'టైమ్' సంపాదకీయం ఇలా అంటుంది— **Richard Nixon and the nation have passed a tragic point of no return. It now seems likely that the President will have to give up his office: he has irredeemably lost his moral authority, the confidence of most of the country, and therefore his ability to govern effectively.**

నిక్సన్ రివరిదాకా పాడవలసిన పుంకే సెనెట్‌లో అభిశంసన తప్పదు. సెనెట్ మూడింట రెండు వంతులు అభిశంసనను ఆమోదిస్తుందా అన్నది అనుమానాస్పదం. ఆమోదించకపోయినా, ఈ గలభా నిక్సన్ను, దేశాన్ని గందరగోళం చేయక తప్పదు. పైగా అభిశంసన తతంగం చాలాకాలం జరుగుతుంది. అంతకాలం దేశానికి నాయకుడనే వాడు లేకుండా పోతాడు; అధ్యక్ష కార్యాలయం స్తంభించిపోతుంది; ప్రపంచం యాపత్తూ 'ఏమౌతుందా?' అని అమెరికావైపే చూపు నిల్పుతుంది. కాబట్టి నిక్సన్ తన దేశభక్తిని నిరూపించుకోవాలంటే, తెలివిగా పదవి నుండి తొలగిపోవాలని ఈ సంపాదకీయం నుండి తప్పించి కాను చాటినామాచేసారు. అన్నది 'టైమ్'.

నిక్సన్ స్థానాన్ని గెరాల్డ్ ఫోర్డ్ భర్తీ చేయగలవనే నమ్మకాన్నిబూడా 'టైమ్' వ్యక్తంచేసింది. అగ్నిస్తానంలో ఉపాధ్యక్ష పదవికి గెరాల్డ్ ఫోర్డ్‌ను నిక్సన్ నామినేట్ చేశారు. ఆ నామినేషన్లను కాంగ్రెస్ ఆమోదించాల్సి ఉంది. ఆ ఆమోద ముద్ర పడకముందే నిక్సన్ ప్రైవేటులోకి పోతే స్పీకరు కార్ల్ ఆల్బర్ట్ తాత్కాలికాధ్యక్షుడవుతాడు. హార్ట్ ఈ ఆమోదం లభించగానే ఆల్బర్ట్ మళ్ళీ యథా ప్రకారం స్పీకరవుతాడు.

హార్ట్‌మీద అమెరికన్లకు నమ్మకముంది. ఆతను బంధనాండికాదని, కిస్సింజర్ సంపాదకార్లో బదేశ విధానంలోకూడా రాణింపగలడని, ముఖ్యంగా నిక్సన్‌మల్ల దిపడ్డినన్ హార్టీదిన ఏర్పడ్డ మచ్చను తొలగించగలడని ప్రజల్లో గట్టినమ్మకం. పైగా ఆతడు మూడేళ్ళ అధ్యక్షస్థానంలో ఉంటాడనే విశ్వాసం ఒకటుంది.

నిక్సన్‌కు వాటర్‌గేట్ ఉదంతంతో ప్రత్యక్షంగా సంబంధం లేదని వాదించే వారుకూడా ఇటీవల బయటపడ్డ వాస్తవాలు తున్నారు. సంబంధం ఉన్నా లేకపోయినా, తన ముఖ్యానుచరులు, సహాయకులుచేసిన తప్పిదాలకు నిక్సన్ బాధ్యుడే-అన్న అభిప్రాయం ప్రబలమైంది.

వాటర్‌గేట్ కారణంగా నిక్సన్ను పదవి నుండి తొలగిస్తే అది సత్సంప్రదాయ మౌతుందా? రాజకీయ ప్రత్యర్థులకు భవిష్యత్తులో ఇదొక భయదంకాదా? అధ్యక్ష పదవికి భద్రతలేకుండాపోయే ప్రమాదం లేదా? భవిష్యత్తులో ప్రతి అధ్యక్షుణ్ణీ తొలగించడానికి ప్రత్యర్థులు ఏదోలక 'వాటర్‌గేట్'ను సృష్టించరా?— ఈ అనుమానాలు కూడాలేకపోలేదు. ఎతే దీనికి సమాధానం- అంతకంటేప్రమాదం నిక్సన్ అధ్యక్షుడుగా కొనసాగడం! **"This would be a terrible circumstance to lodge in our history, a terrible thing to explain to our children and their children"**—అంటుంది 'టైమ్'.

ఇందులో మరొక తిరకాసుంది. 'టైమ్' లాంటి కొన్ని పత్రికలు నిక్సన్ వెంటనే రాజీనామా చేయాలని పట్టుపడ్తుంటే, 'ది వాల్‌స్ట్రీట్ జర్నల్' వగైరా ప్రముఖ పత్రికలు అధ్యక్షుడిపై రాజ్యాంగబద్ధంగా అభిశంసన మోపాలంటున్నాయి. 'నేరారోపణ, సాక్ష్యం, దర్యాప్తు వగైరాలేమీ లేకుండా నిక్సన్ను రాజీనామాచేయమనడం న్యాయమా? ఇలాంటి రాజ్యాంగ సంప్రదాయాన్నేనా మనం నెలకొల్పాల్సింది? ప్రజలు 'మూడ్' మారినప్పుడల్లా అధ్యక్షుడు మారుతుండాలా?' అని ప్రశ్నిస్తూ, 'వాల్ స్ట్రీట్ జర్నల్ – హౌస్ ఆఫ్ రెప్రజెంటేటివ్స్ అధ్యక్షుడిమీద అభిశంసన దర్యాప్తు జరిపి, నేరం రుజువైతే తొలగించాల్సిందేగాని, రాజ్యాంగ విరుద్ధంగా రాజీనామా చేయమని పత్రికలితేవడం అసమంజస మంటుంది.

'వాషింగ్టన్ పోస్టు'కూడా దాదాపు ఇదే అభిప్రాయాన్ని వ్యక్తంచేసింది: రాజీనామా చేయమనే అభిశంసనే మేలన్నది. 'రాజీనామా చేయమని నిక్సన్‌మీద నిరంతరం ఎడతెగని ఆరోపణలూ చేయకుండానే వైదొలగి పొమ్మంటున్నారు. **A President cannot be exorcised, as if he were some unwholesome spirit, merely repeating the incantation, 'Resign!'** (ఆ యనేదో పెద్ద హానికరమైనట్టు 'రాజీనామా' అనే మంత్రం అదేపనిగా పఠించి అధ్యక్షుణ్ణి తరిమగొట్టాలనుకోవడం పిలయ్యేదికాదు)-అన్నది 'వాషింగ్టన్ పోస్టు.'

'న్యూయార్క్ టైమ్స్'లో టాప్‌మిక్కర్ అనే కాలమిస్టు-"నిక్సన్ రాజీనామా చేసి నంతమాత్రాన అతని దోపిడీ పాలు రుచిచూడకపోవు. అదొక అడ్డదారి మాత్రమే! పైగా అందువల్ల అమెరికా రాజకీయరంగంలో అనుమానాస్పద వాతావరణం అలుముకుంటుంది. ఆరోపణల నిజానిజాలమీద కోర్టు తీర్పు వెలువడేవరకూ, అందరి లాగానే, నిక్సన్‌కూ ఉంది. రాజీనామా అంటూ చేస్తున్న గలభాలో సదసద్వివేకం సంప్రదాయం నశించిపోతున్నాయి"- అన్నాడు.

అధికారానికి చెందిన మరొక కాలమిస్టు ఇలా అన్నాడు- "కోర్టు తీర్పుతో నిమిత్తంలేకుండానే అధ్యక్షుడిపై అభిశంసన ప్రక్రియ అమెరికా చరిత్రలో బోలెడన్ని నిదర్శనాలున్నాయి. అధ్యక్షుడి అభిశంసన ఖాయా అంతే అవుతుంది. ఏ తీర్పునైనా అనుమానించేవాళ్ళు ఎప్పుడూ ఉంటారు. పైగా అభిశంసన చర్యలతో అధ్యక్ష కార్యాలయం ఎన్ని ఎత్తుగడలైనా వేస్తుంది. నిక్సన్ను రాజీనామా చేయమని పట్టుదలతో ఉండడం మంచిదికాదు; కాని అయినమీద ప్రజలు బొత్తిగా నమ్మశక్యంకాని సంక్షోభ పరిస్థితులేర్పడ్డాయి. రాజీనామా చెయ్యడం చెయ్యకపోవడం నిక్సన్ ఇష్టం కాని అతను రాజీనామాచేసి, ప్రజల మానసిక గాయాల్ని త్వరగామాన్పుగట్టితే మంచిది. అప్పుడు అభిశంసన అన్నది అనవసరం" అంటాడు.

—ఇదీ అమెరికా పరిస్థితి. ఇట్లాంటి వాటర్‌గేట్ ఉదంతాలు మన ఇండియాలో చూస్తే లక్షోపలక్షలు, కోటానుకోట్లు. ప్రతి నియోజకవర్గం ఒక వాటర్‌గేట్‌ను, వాన్ని తలపన్నేవాణ్ణి సృష్టిస్తుంది అప్పట్లో. వాటర్‌గేట్‌లో ఏమిజరిగింది? డెమొక్రాట్ల రహస్యాలను వేపు లద్వారా రిపబ్లికన్లు తెలుసుకున్నారు. లేకపోయినా డెమొక్రాట్లు పాడిచేదేమి వుండివుండదు మిన్నటి ఎన్నికల్లో. ఏనా ప్రజాస్వామ్యంలో నీతి నిజాయితీ కీలకు అమెరికన్లు ఎంత విలువనిస్తారో ఈ ఉదంతం తెలియచెప్తుంది. నిజానికి దీని నుండి గుణపాఠం నేర్చుకోవలసింది అమెరికనులుకాదు, మనం!

పరిపాలన అభిప్రాయాలు నిర్భయంగా, నీతంగా, నిరాటంకంగా వ్యక్తమవుతున్నాయంటే అందుకారణం అదిఅమెరికా కావడమే! మరొక దేశంలో అయితే ఇది జరిగేదికాదు. నియంతృత్వ దేశాల్లో సరే, అసంఖ్య మనుకోండి; మనలాంటి ప్రజాస్వామిక దేశాల్లోకూడా అధికారపీఠానికి వ్యతిరేకంగా, ఇంత ధైర్యంగా స్వేచ్ఛగా అభిప్రాయాలు ప్రకటించే దమ్ములెవరికున్నాయి? అందుకే డెన్ బ్రాడ్లీ అనే జర్నలిస్టు అమెరికన్ జర్నలిజం గూర్చి ఇలా అంటాడు-

"...This struggle between the government and the press is the best safeguard of our freedoms. A government which controlled a subservient press or a press which honored no restraints on what it printed - either could be the end of democracy."

నిక్సన్ సతీ-టీచర్ల ఇబ్బంది!

నిక్సన్ అమెరికా అధ్యక్ష పదవి రాజీనామా చేయకపోవడం టీచర్లకు మహా ఇబ్బందికరంగా ఉందట! అధ్యక్షుడే సతీతప్పి వ్యవహరిస్తుంటే ఇక పిల్లకాయలకు ఏమి ఆదర్శాలు బోధించగలం మేము?- అని అడుగుతున్నారట టీచర్లసంఘం-నేషనల్ ఎడుకేషన్ అసోసియేషన్ అధ్యక్షుడు నిక్సన్‌కు ఇటీవల ఇలా రాశాడు-"అయ్యా! మీరేమో బంధ్రదాయ విరుద్ధంగా వ్యవహరిస్తున్నారు; మా టీచర్లమో పిల్లకాయలకు నితి నిజాయితీ అని పెద్ద పెద్ద మాటలు చెప్తున్నారు. ఈ పరిస్థితి వాళ్ళకు చాలా ఇబ్బంది కరంగా ఉంది. అధ్యక్షుడే నైతిక విలువల్ని భాతరు చేయకుంటే ఇక మేము విద్యార్థులకు ఏమి సుద్దులు చెప్పగలం-అని టీచర్లు మమ్మల్ని నిలదీసి అడుగుతున్నారు. ఏం చేయమంటావు మహానుభావా!' అని ఆవేదన వ్యక్తం చేశాడట.

అదీ అమెరికా! మరి ఇండియా...?

బ్రెజ్నెవ్‌రాక

[3వ పేజీకొరవ]

నిన్న పార్టీతో– మరొకపార్టీతోకలిసి మంత్రి మిర్ రహమాన్ నడిపించే అవామీలీగ్ అశక్తుణ్ణి ఎదుర్కుంటున్నాడు.

మనదేశంలోనిసగటైజ్ శక్తులలో ఒక భాగమే చైనాకు సంపూర్ణంగా అనుకూలమని అనవచ్చును. అనవచ్చుకీ, చైనాతో సామాన్యంగా మన సంబంధాలను మంచిగా వుంచుకోడానికి మన ప్రయత్నంలో ఏమీ లోపం లేకుండానే వున్నది. చైనాల్లో జరిగే మంచివనులు మంచివనే అంటున్నాము; మనపై లోగడ కత్తిగట్టిన రాజ్యం గనక అందులో జరిగే పనులన్నీ చెడ్డవని మనం అనడంలేదు.

రష్యాను మనతో దగ్గరగా తెచ్చింది కానే అయినా, మనం, రష్యా కలిసిపోయి తనకేదో అపకారం చేస్తామని చైనాకు సంశయం కలిగింది. అందువలన రేపటి ఇందిరా-బ్రెజ్నెవ్ దర్శనం అంతర్యంపై చైనా ఏవేవో అభిప్రాయాలను అభివృద్ధి చేసుకోవడం సహజం. అందువలన మన నాయకులు, రష్యా నాయకులు చర్చలకు ముందు, దర్శన తర్వాత ఇది చైనాకు భయద్రం కానేకాదని నమ్మబలకవలసి వస్తుంది.

అమెరికా స్థితి చైనాకంటె మెరుగు– మనకు సంబంధించినంతవరకు. మనతో రష్యాలో చైనాకు పేచీలున్నవి. అమెరికాకు మనతో, రష్యాతో పేచీలున్నా వాటిని అవలకు నెట్టివేసి, ఈ రెండు రాజ్యాల స్నేహాన్ని అమెరికా అభిలషిస్తున్నది. మొకటి చరిత్రనుబట్టి మనం రష్యావల్ల మాపే అదరాభిమానాలను అమెరికావల్ల చూపలేకుండా వున్నాము. ఈ దేశంలో ఏ పార్టీ ప్రభుత్వం వచ్చినా, ఇందులో మార్పురాదు. ఎందుకంటే వర్తిస్థితులకను కూలంగా రష్యా సర్దుకున్నది. అమెరికా సర్దుకోలేకపోయింది. ఇకమీద అమెరికా మనతో విదేశీయ ప్రవర్తిస్తే మనం అమెరికాను సైతం ఆదరిస్తాము. ఇవ్వడైనా మనకు అమెరికాతో తగాదాలేదు. కాని ముసుపటి ఆప్యాయత లేదు.

చైనా మనపైదండెత్తినప్పుడు నెహ్రూ సాయాన్ని కోరగానే అమెరికా, బ్రిటన్, ఖుగిలిన పాశ్చాత్యరాజ్యాలు మనకిచ్చిన తోడ్పాటువలన ఏర్పడిన సద్భావం అంతా బంగాళాఖాతంలో పడిపోయింది. ఇది అమెరికా స్వయంకృతాపరాధం. అమెరికా వంటి సంపన్న, సుస్థిర రాజ్యంతో తగాదా పెట్టుకోవలెనని మనదేశం వంటి దేశం ఎన్నటికా, ఎప్పుడూ,ఎక్కడావాంఛించదు. కాని, మనకు అపాయకరమైన పరిస్థితి ఎమరైనవుడు ఎదటివారి వైఖరి, నడవడి విచిత్రంగావుంటే మనం ఆ విషయాన్ని గూర్చి అందోళనపెందకుండా వుండగలమా? దాని ప్రభావం మన పరస్పర సంబంధాలపై పడకుండా వుంటుందా? అందువలననే, అమెరికాతనంతట్రగహించుకుని, మనతో సద్భావాన్ని పెంచుకోవడానికి పూనుకున్నది.

కావున, చైనా-ఇండియా పరిస్థితి అమెరికా-ఇండియా పరిస్థితి నేడు భిన్నంగా వుంటున్నది. దీనిని గమనించుకునే మనం వర్తించుకుంటాము.

పొందరపడంలో అత్యధికంగా ప్రస్తుతము మనం పోవియట్ రాజ్యాన్ని అవరించి, విడవకొన్ని చిక్కులలో లోనవుతామని. కాని, ఆ హెచ్చరికను గమనించే మన నాయకులు నడుచుకుంటారని మా విశ్వాసం. లాంఛనప్రాయంగా జరిగే ప్రకటనంకు అత్యధిక ప్రాముఖ్యమివ్వరాదు. సత్కారం సత్కారమే, ఎదటివారి నడవడిని నితంగా పరిశించడం పరిశీలించడమే! ఇంత అనుభవం, లోకానుభవం గలిగిన మన ప్రభువులు పాఠాలు నేర్చుకొని వుండరా?

ఊన్నమాట

(3వ పేజీ కొరవ)

అదిచాలా చూసింది - దేశంలో వున్న పెట్రోలు బావుల్లో 50 శాతం ప్రభుత్వానికి చెందినవని ప్రభుత్వమే చాటుకుంటున్నది. ఆ బావులన్నిల్లో అత్యధికభాగం తిప్పులు, వ్యాపులు, పెద్దపెద్దవారివి. అంటే అంబానీదీరూభాయి కారుకు టీటను పెట్రోలు అరుమైళ్ళు పరిగెత్తిస్తే, ప్రభుత్వబావులకు రెండుమూడు మైళ్ళే వస్తుంది. అంతేకాదు, ప్రభుత్వరంగాలు ఎప్పుడూ నష్టాలస్థితిలో వుండవు: అందువల్ల ఎప్పుడు ఆదాయం, పెట్రోలు ధరలూ పెరుగుతుంటాయి. పెట్రోలుపై పెరుపు చేయాలనుకున్న ప్రభుత్వం, కార్పు మాత్రం వుంచుకొని, ఈ దండగమారి బావులు గీవులను ఎందుకు గ్యాసోలిన్‌లోకి పంపకూడదు? ప్రజలమీద దాడిచేసే బదులు, తనచేతిలోని ఈపని ఎందుకు చేయకూడదు?

పెట్రోలు ధరను ఇంకా పెంచవలసి వస్తుందంటున్నారు. ఇంకా పెంచేదాని కంటే; పక్కనవేటు నానాటాకు పెట్రోలు నిషేధించడం మేలుకాదా? పెట్రోలు ధర పెరుగుదల కారుయజమానులను (నల్లధనాన్ని చిమ్మలా విషయం బోసిండి!) పీల్చి పిప్పిచేయడమేకాదు; దీని దుష్పరిణామాలు వ్యాపార వాణిజ్యాలపైన, ఆర్థిక వ్యవస్థపైన దారుణంగా వుండబోతాయి.

పెట్రోలు మనదేశంలో మరీ చీపర్ పదార్థమైపోయింది! కారు విదియోగదారు వైనందుకు నాకు నేను చెంపలేసుకుంటున్నాను!

ఇప్పుడేవచ్చినవి
చలికాలానికి

ఉలన్ స్వెట్టర్లు
ఉలన్ మఫ్లర్లు
బెలి ఉలన్ క్యాప్స్, సాక్స్
రెయిన్‌కోట్స్

సిటీ డ్రెస్ హౌస్
Textilers & Tailors
ట్రంకురోడ్డు - నెల్లూరు
Phone : 444

బహిరంగ ప్రకటన

* * *

మా కక్షిదారులు, కోవూరుమండల కావు రస్తులు అయిన యల్. నాగేంద్రరాజు, యల్. క్రిష్ణరాజు, యల్. గజేంద్రరాజు అనువారలు ఇందుమూలకముగా మావెర మందికి తెలియజేయడమేమనగా, తామ కోవూరుగ్రామ సర్వేనెం 38 లో ఉ 4-50 సెంట్లు తూమిటి సంపూర్ణ హక్కు అనుభవ స్వాధీనములు కలిగియున్నారనిన్నీ, మా కక్షిదారుల్ అందువలు కొంతమంది నరసు భూమిలో తమకు హక్కువున్నట్లు అబద్ధపు మాటలు చెప్పుచూ, భూమిని ఇతరులకు విక్రయించుటకు తలపడుచున్నారనిన్నీ, పై విధముగా ఎవరైనా చెానపడి భూమి లను విక్రయించుకొన్నయెడల అందులకు జరుగు వ్యవహారములకు యావత్తు కక్షిదారు లును వారే బాధ్యత వహించవలసి వస్తుందని ఇందుమూలముగా తెలుపు చున్నారు.

వి. వెంకురామిరెడ్డి,
B. A B. L.
అడ్వొకేటు - మద్రాసు

In the Court of the District Munsif Adoni

O3. EP. 53/73 O. S. 356/71

P. Lakshmana Rao —D. Hr.
Beldar Abdul Kasim Sab and Others— —J. D. Rs.

The above decree holder has brought for sale of the Schedule mentioned house to recover his decree debt. The Sale is Posted to 14—12—73 Intending bidders may know the details of terms of Sale Either at Court or with the Counsel for decree holder Sale date is 14—12—73 in Court premises.

— Schedule —

House bearing DoorNo 334 in Ward No XIX in Fared Sab Street in Adoni Municipality in Kurnool Dt and Sub Registration district of Adoni House facing North having plots in front and a latrine on the pial with door facing East.

— Boundaries —

East- Kamma Nagamma's house, West- Beldar Abdul Khadar Sab's House, North- Public Rastha, South- Houses of Masthan Sab, & Mohamd Sab.

—D. NARAYANA RAO,
Advocate for D. H.

శివారెడ్డి పద్యాలు

ఎవరు మంత్రి?

ఎవరాకు బయటుండెదవో,
యెవరికి వను వంతుతుందో,
యెవ్వరు నడిచిం

ద పుకాదో నెల్లూరుకు
కవిశిరెలును బయటనారెత పిల్పుంయిస్తే!

నెప్పు చూస్కిరక్లో నెల్లూరుజిల్లాకు
మంత్రనాని కవని, మందరాన్ని
స్పృనిద్దివస్తు తింతారుబట్టిన
గ్రాండిగిందితోస్తె బాగుచేస్తే!

ఎవరుమంత్రులైన, యెవరునాయకులైన,
యెవరికి పుకారు మెప్పుకైన
కవికి నాకు నీకు కట్నాలు పదివిని
కాఫీయారు మనకు కంట్లోటకేసు!

జిల్లా గ్రంథాలయ సప్తాహం

శ్రైకికారకు ఎన్నో బట్టాలుపడ్డావు
పైకిదెచ్చినావు ప్రాకులాడి
పోర్చు నెర్పులాపి, ఓయి నాగారెడ్డి!
జన్నిపజలం ఎంతో కాడిసికు.

సినిమాహాలుగదితె చేతినిండాడబ్బు,
నిండిపొద్ది లోని నిర్వహిస్తె
గ్రాంధిపావు, పోల్లపడ్డావు నిష్కామ
సేవజేస్తె మిగులు చెయ్యిదిగులు!

చిరయశస్సి అమరజీవి శ్రీ పట్టాభి
రామిరెడ్డి సౌధ రాజమునకు
కలిగె సార్థకమ్ము, వెలిసింది యిద్బోట
బహుముఖాల వాణి బమ్మరాణి!

పల్లెపల్లెతిరిగి, పద్యాలుగాలించి
చదువుసాము గ్రజుం చాడిపోని
మొందుమిగిలినావు గ్రంథాలయము నిపు
రాణకెక్కినావు రాజధాన్లో!

కట్టుంట్లలిస్తె, కాక్మీరు కాల్చిస్తె
కుప్పినింత పోదు పట్టినిస్తె,
అకలిపట్ల, దీని అపిల్లు దినుచేసి
చేయమను కవుల గౌరవించె.

మినికట్టురాలు, మెద్యూరుగానేల
మట్టిగట్ల, అర్ధ ముట్టుదాలు
ఆనకవిత చెప్పి అవధానమొనరించి
రక్తిగొస్తె సభలో రామిరెడ్డి!

మంచముకల్లు, జనులు, మతిలేనినాపంటి
పల్లెటూరికవులు పెళ్ళగాడు
పెద్దసభల చెప్పి, పేనకాజేశారు
తన్నరించినారు తమ్ములైనరా!

టెలిఫోను ఎక్సేంజి

ఎందుకండి పాడుఎక్సేంజి టెలిఫోను
దండగండి దీనిముందు మొద్దు
అరునెలలుగడువు అర్థంటువనికైతె
వుంటెవుట్టి పెద్దహోద డౌలు!

చెవుడు మొత్తుకోళ్ళ చెప్పింది వినుకోరు
యెంత మొత్తుకున్న యెత్తుకోరు.
అఫిసోరు ఫోను, కాఫీకిపోల్ల?
జప్తు అర్ధగంట రెస్టులల్ల?

శుభలేఖ

సుబ్బరాయశ్రేష్ఠి శుభలేఖ జూదాను
ఎంతయిందో ఖర్చు ఏమోగాని
బయట లోనగూడ బంగారు చెక్కుంది
తిని దాచిపెట్టు మానిపోద్ది!

పచ్చిపసుపుగొమ్ము భద్రాను కాంతమ్మ,
కన్నె భాగ్యలక్ష్మి వెన్నముద్ద,
అందమునకు ప్రోవు ఆ సుధాకరరావు,
సుబ్బరాయుడు వరుడు సూనరుడు.

పిటియుల్ వలావు విందు ప్రాప్తములేదు
కవిని నేను యూతుదాంగిరేను
పైన మిద్దెమీద పద్యాము, పరియువ్వ
మట్టిగ మిద్దపప్పు మాదెశప్పు!

వస్త్రకొద్ది బాన పరవూన్న మొద్దిస్తు,
అప్పడాలుచెప్పి కుప్పలొయ్యి
కోమటోరిసిందు కొనవాళ్ళు దాటద్ద?
రాసుపోసు తప్పు రయము వేస్తు!

రైతులకు ముఖ్యగమనిక

తవుడు - ఎరువు

(De Oiled Rice Bran Manure)

తవుడు - ఎరువు వరిపైరునకు, పొగాకుపంటలకు, కూరగాయల తోటలకు, పూలమొక్కలకు ప్రసిద్ధమైనది. పంట శ్రేష్టముగాను, ఎక్కువగాను దిగుబడియగును. పైరునకు కావలసిన నైట్రోజన్ ఫాస్ఫరస్ పొటాషియములు సరియైనపాళ్ళు కలిగిన ఆర్గానిక్ (Organic) ఎరువు కాబట్టి ప్రత్యేకముగా వరిపంటకు అన్నివిధముల శ్రేష్టమైనది. ఈ ఎరువును జపాను వగైరా దేశములలో విరివిగా వాడుచున్నారు. జిల్లాలో మా తవుడు-ఎరువును వరిపైరునకు వాడిన రైతులు అనుభవము చాలా ప్రోత్సాహకరముగా వున్నది. రసాయనిక ఎరువులు దొరుకుటలేదని రైతులు నిరుత్సాహపడ నవసరములేదు. ధరకూడా స్వల్పము.

50 కె. జి. ల ఎరువు రూ 5 లకు యివ్వబడును.

— దొరకుచోటు —

ఇండియా ఆయిల్సు అండ్
ఫర్టిలైజర్సు కార్పొరేషన్
నవలాకులతోట - నెల్లూరు-2.

ఫోను నెం. 780 మరియు 790

మేము–మీరు

(6 వ పేజీ తరువాయి)

అదినరికాదు. దాకీలు వనూలైతే నష్టం పూడే అవకాశాలున్నాయి.

అందుచేత, జిల్లాలోని ఆయుర్వేద వైద్యశాలలకు పట్టిన గతిని, ఆయుర్వేద వైద్యం మీద అధికారానధికారుల చూపే ఉదాసీనతను నిర్మొగమాటంగా విమర్శించినందుకు నా ధన్యవాదాలు తెలియచేయక తప్పదు

నెల్లూరు — కె. వి. అప్పలాచార్యులు
మెడికల్ ఆఫీసరు
ఎ. వ. ప్రి. డి. ఎం. హోస్పు

వైద్య విద్వాన్ పరీక్షలు– ఆరోపణలు నిరూపిస్తారా?

వైద్య విద్వాన్ పరీక్షల్లో 'తెలుగు సరిగా రాని ఆయుర్వేదాచార్య విద్యార్థు'లనుగూర్చి 'వైద్య విద్వాన్ పరీక్షాప్రహసనం' అనే శీర్షికతో (జ. ర. వా. తే. 16 వేది) శ్రీ డి. కన్నయ్యగారు విమర్శించారు. నెల్లూరులో జరిగే ఆయుర్వేదాచార్య పరీక్షలకు గవర్నమెంటువారిచేగాని, విశ్వవిద్యాలయాలచేగాని జరుపబడే సంస్కృత ప్రవేశ పరీక్షల్లో ఉత్తీర్ణులైతేనే ప్రవేశార్హత వుంటుందనే విషయం ఆయన దృష్టికి గోచరించకపోవడం శోచనీయం.

నెల్లూరులో జరిగే వైద్యాచార్య పరీక్షల్లో (తెలుగు మీడియం) ఉత్తీర్ణులైనవారిలో నేనొకణ్ణి. నాకు, నాతోపాటు వైద్యాచార్య పట్టభద్రులైనవారికి తెలుగురాదని, లేదా ఆయుర్వేదం తెలియదని నిరూపించాల్సిన బాధ్యత కన్నయ్యగారిమీదవుంది.

బోజాహాల్లో జరిగిన వైద్యవిద్వాన్ పరీక్షల్లో పరీక్షాపత్రాలు ముందుగా తెలియటం, కాపీలు సర్వసాధారణంగా జరగటం, అధ్యక్షులుమలు వారి ప్రతినిధులు హాజరుకావడం — వగైరా ఆరోపణలను ఆయన సాక్ష్యాధారాలతో నిరూపించగలరా?

వైద్యవిద్వాన్ పరీక్షలు బాహాటంగా, ఆయుర్వేదాభిమానులందరి పర్యవేక్షణలో బోజాహాల్లో పదిరోజులుజరిగాయి. అప్పుడు కన్నయ్యగారిలాంటి ఆయుర్వేదాభిమాని వచ్చి అక్కడజరిగే అన్యాయాలను ప్రత్యక్షంగా ఎదుర్కొనే అవకాశంవదలి, జరిగిపోయినతర్వాత నిందారోపణలుచేయడం, సంస్థకు చెడ్డపేరు ఆపాదించడంలో వారి అభిప్రాయం దురూహ్యం.

ఈ పరీక్షలకు ఆంధ్రదేశంలో ఎందరు కూర్చుంటున్నారో, యెందరు ఉత్తీర్ణులవుతున్నారో, ప్రతి విద్యార్థి ఎన్నిసార్లు పరీక్షలు వ్రాస్తున్నాడో తెలిస్తే ఆయనిలారోపణలు చేసివుండేవారుకాదు.

నెల్లూరు - వైద్యాచార్య ఎ. నాగరత్నం

★

మనుషులెందరు? మట్టి ఎంత?

శ్రీ ఏనుగు పట్టాభిరామరెడ్డి సన్మానం మననంగా, వైభవోపేతంగా జరిగివుంటుందని విశ్వసిస్తున్నాను. దుబాదాలతో, దండగలతో మనత, వైభవం రావు. ప్రేమాతిశయంతో, ఆదరాభిమానంతో జరిగే సత్కారమే వైభవోపేతమైనది. దేశమంటే మట్టికాదోయ్, మనుషులోయ్ - అన్నప్పుడు పట్టాభివంటి పిచ్చివారినే మనసులో తలచుకొనిఅమాయకుడైన గురజాడ కవనంచెప్పి వుంటాడు. కాని మనకెందరు మనుషులన దగినవారు మిగిలినారు దివరకు? ముప్పాతిక మువ్వీసం మట్టిగాక మరేమున్నది? కాని కాలమొకరీతిని వుండబోదుగనుక రాబోవు మంచిరోజుల్లో పట్టాభివంటి పిచ్చివారినే లోకం ఆదరిస్తూవుంటుంది.

హైదరాబాదు — చండి జగన్నాథం

—

జమీన్ రైతు చందా

సంవత్సరం చందా	రు 16–00
6 మాసములకు	రు 9–00
విడిప్రతి	రు 0–30

National

ఈ గుర్తు ప్రపంచవిఖ్యాత నాణ్యతగల బ్యాటరీలన్న గ్యారంటీ

జపాన్ దేశపు నేషనల్‌వారు ప్రపంచంలోని శ్రేష్ఠమైన సాంకేతిక విజ్ఞానాన్ని సరికొత్త నిప్పో బ్యాటరీలలో సమకూర్చారు

National నిప్పో బ్యాటరీలు

అద్భుతంగా సీల్ చేయబడిన సాటిలేని శక్తి



తయారుచేయువారు

ఇండో నేషనల్ లిమిటెడ్

ఫ్యాక్టరీ

ఇండస్ట్రియల్ ఎస్టేట్

నెల్లూరు-4 (ఆం. ప్ర.)

రిజిష్టర్డ్ ఆఫీసు:

30 జనరల్ పేటర్సు రోడ్

మద్రాసు-2.

Edited, Printed and Published by N. Sree Ramamurthy at The Zamin Ryot Press, 170, Thipparajuvari Street, Nellore A. P.